
# బాల

ఏప్రిల్.....1950

6 అ




ఏమిటావింత !



చి॥ ముక్కామల్లి స్వరూపరాణి
(విశాఖపట్టణం)

అదే ఆలోచిస్తున్నా !




చి॥ తెంజెర్ల రాజేంద్రప్రసాద్
(మచిలీపట్టణం)

*
**

ఇదుగో ! ఈ అమ్మాయే అల్లరి చేసింది !



చి॥ M. అన్నపూర్ణ
(కోయంబత్తూరు)



చి॥ B. R. S. ప్రసాద్ బాబు
(మదరాసు)


విజయ వారి
షావుకారు
[ఇరుగు పొరుగుల కథ]
నాగిరెడ్డి :: చక్రపాణి
ప్రసాద్.

# అమృతాంజనము

తామర తంపరగా పడుబాధల - తరుముజాలనని భయపడకు
అమృతాంజనము పేరువినినచో - అవియెల్లయు గడగడ వడకు ॥తా॥

తలనొప్పికి తలనొప్పి పుట్టును - కంటినొప్పి కనుకనబడదు
పంటినొప్పియు పలాయనంబగు - తుంటినొప్పియు తుడుచుకపోవును॥

ఏదో ఒకరూపముతోవచ్చి - యెల్లరినివియే పీకితినున్
బాధల నణచి సేదదీర్చుకొన - స్వీకరింపు మమృతాంజనమున్ ॥తా॥

రొంపదగ్గు ఎగశోషలకు - చెంపపెట్టు అమృతాంజనము
వాతము పట్లను నరముల పోట్లను - వారించెడి దమృతాంజనము ॥తా॥

తామర గజ్జి సెగ కురుపులను - తరుమ గలది అమృతాంజనము
అలసిన మేనుకు బలము గూర్చును - అమృతాంజనపు మర్దనము ॥తా॥

బుద్ధి బలంబు ప్రయోగ మధికమై - సబ్దతకూడిన వారలకు
శుద్ధంబైన చురుకు తనము చవి - చూపించెడి దమృతాంజనము ॥తా॥

పని పాటులు చల్లగ చేసుకొని - మనుగడ శ్రీమంతముగ గడుపుకొన
మదిలోపలను ఉవ్విళ్లూరే - మనుజకోటికిని కైదండ యిది ॥తా॥

పట్టములందును పల్లెలయందును - పీఠంబులు నెలకొల్పుకొని
బాధా పీడిత జనులందరికిని - పరమాద్భుతసాయము చేయున్ ॥తా॥

"ఎప్పుడెప్పుడే బాధకలిగినా - తప్పించెడి దమృతాంజనమే"యని
పిన్న పెద్దలు పాడుచుండెడి - ప్రేమ గీత మమృతాంజనము ॥తా॥

గరిమెళ్ళ సత్యనారాయణ బి. ఎ.




'BALA'—CHILDREN'S ILLUSTRATED MONTHLY

సంపాదకుడు : న్యాయపతి రాఘవరావు, బి. ఎ.

సహాయ సంపాదకురాలు : న్యాయపతి కామేశ్వరి, బి.ఎ.,ఎల్.టి.

సంపుటి 5] ఏప్రిల్, 1950 [సంచిక 9

# కొత్తసంవత్సరం

బాలా

కొత్తసంవత్సరం వచ్చింది. పోయింది. కాని పైకి చూడడానికి నీకంటికి మార్పు ఏదైనా కనిపించిందా? సూర్యుడు మామూలుగానే తూర్పున ఉదయించి, పశ్చిమ దిక్కున అస్తమిస్తున్నాడు. రాత్రి నక్షత్రాలు, చంద్రుడూ వాటి మానాన అవి వస్తూ పోతూ వున్నాయి. నువ్వు పగలల్లా బడికివెళ్ళి చదువుకొని, సాయంత్రం ఆడుకొని, రాత్రి నిద్ర పోతున్నావు. అన్నీ ఇలా బండీ చక్రాల్లాగ వస్తూ, తిరుగుతూనే వున్నాయి. నీకంటికి మార్పు ఏమీ కనిపించ లేదు కదూ?

ఈసంవత్సరం పేరు వికృతి. ఈవికృతి దేవత మనకి ఏవంకలు పెడుతుందో అని భయపడుతున్నావా? పేరును చూచి భయపడకు! మనం మనపనులు ధైర్యంగా బాగా చేసుకుంటే మనకి ఏ అడ్డంకులూ రావు. ఏ ఆపదా రాదు. మనం ఎంతబాగా కష్టపడితే మనకి అంత మంచి రోజులు వస్తాయి. అంతేగాని పేరులో ఏమీలేదు. తెలుగు బాలలు ఇంకా తెలివితేటలతో పెద్ద చదువులు చదివి, భారత దేశంలో భేష్ అనిపించుకోవాలి.

చూద్దాంగా!

# పోవే పోవే ఓ విరోధీ

రావే రావే వికృతీ !


విరోధమెంతో సాధించేవ్,
హోరున వానలు కురిపించేవ్
జోరుగ వరదలు పారించేవ్
ఘోరున జనులను ఏడ్పించేవ్
చోరుల నధికం గావించేవ్
లేరులేరు నినుబోలు దుర్మతులు
॥పోవే॥

పంటలు నాశన మొనరించీ
వంట సరకులను హరియించీ
తుంటరులను పెంపొందించీ
ఆశలన్నియు నిరాశలు చేసీ
ఆంధ్రరాష్ట్రమును వెనుకకు త్రోసీ
అసలేలేదని పించనెంచితివి ॥పో॥
స్వాగతమ్మ! సుస్వాగతంబహో
స్వాగతమిదె కొనుమా వికృతీ !!
విరోధి కీవేగావే వికృతీ !
సరాగమున కావా మా సకృతీ !
ఉదజని బాంబులు ముదరక ముందే
మదమణ చెదవా ఓ వికృతీ !
మనిషి మృగముగా మారకుండనీ
వనవరతము రక్షింపుము వికృతీ
॥ రావే॥

రచన : వసంతరావు వేంకటరావు

# దీపస్తంభం

(లైట్ హౌస్ ముగ్గు)



కె. వి. కమల (జయపురం)

బాలా! ఈ దిగువున రెండు చదరాలువున్నాయి. కళ్లుమూసుకొని మొదటి చదరములో ఒక అక్షరమును, రెండవ చదరములో ఇంకొకటిని గురుతు పెట్టుకో.

మొదటి చదరం

| | |
|---|---|
| అ | ఆ |
| ఇ | ఈ |

రెండవ చదరం

| | |
|---|---|
| క | గ |
| చ | జ |

ఈ పై రెండు చదరములలోను, కళ్లుమూసుకొని గురుతు పెట్టిన రెండు అక్షరములు జతపరచి, వెనక పేజీలలోవున్న ఫలితాలు చూచుకో! నీకే తెలుస్తుంది నీ అదృష్టం.

ఉదాహరణ : మొదటిచదరంలో నీకు " అ " వచ్చిందనుకో. రెండో చదరంలో " చ " వచ్చిందనుకో. ఫలితాలలో " అచ " అనేదాని ఎదురుగా చూడు.

# బాల రాజ్యంలో


రచన: P. S. నారాయణ & P. S. B. కుమార్ (బొబ్బిలి)

అబ్బబ్బ! ఎంత అన్యాయం! ఎంత అన్యాయం! పెద్దలందరూ కలసి రాజ్యం పాడుచేస్తున్నారు. బాలలరాజ్యం వస్తే ఎంత బాగుండును!

అయితే గియితే మన బాలరాజ్యమేవస్తే! బాలల్లారా! బహుపరాక్! రాజ్యం నడపడానికి సిద్ధపడండి.

అదుగో, కాగితపు పడవలుచేస్తున్న ఆ అబ్బాయే మనకి నావికాశాఖ మంత్రి అవుతాడట! విశాఖపట్నం రేవులోను, బారువ, కళింగపట్నం, భీమునిపట్నం, కాకినాడ, బందరు, మదరాసు రేవుల్లో తెనుగు స్టీమర్లు ఎన్నెన్నో కట్టించి, తెనుగు బావుటా ఎగరేసి, తెనుగు పనివాడితనం చూపిస్తాడు.






మనకి ఈ రోజుల్లో స్టీమర్లేకాదు. విమానాలుకూడా బోలెడు కావాలి. ఈ విమానాలు ఎవరుకట్టిస్తారో తెలుసా ? ఇప్పుడు గాలిపటాలు ఎగరేసిన బాలలే రేపు విమానాలు నడుపు




తారట. విమానాలు ఎలాగ ఎగురుతాయో అవన్నీ గబగబ నేర్చుకొని, మన తెనుగు బాలలే విమానాలన్నీ నడుపుతారు. గన్నవరంలోను, విశాఖపట్నంలోను, బరంపురంలోనూ, గుంతకల్లులోనూ విమానాలు దిగే స్థలాలు కడతారు. చిన్న చిన్న విమానాలు వూరూరికీ మధ్య నడిపిస్తారు. పెద్ద విమానాలు భారతదేశం అంతా తిరుగుతూ వుంటాయి.

సరే. మరి మనకి ఇల్లో ? బాల రాజ్యానికి రాజధాని ఎక్కడ ? బెజవాడలోనా ? అనంతపురంలోనా ? తిరుపతిలోనా ? హైదరాబాదులోనా ? ఎక్కడ ? ఎవరు కడతారు. ?

అదుగో ఆ బొమ్మలోచూడు. పేకముక్కలతో బొమ్మరిల్లు కడుతున్నాడు ఆ అబ్బాయి, ఇప్పుడు బొమ్మరిల్లు కట్టినబాలలే రేపు పెద్ద పెద్ద భవనాలు కడతారు. గోదావరీనదికి అడ్డంగా, భద్రాచలందగ్గర ఒక ఆనకట్ట కడతారు. అదే రామపాదసాగర ఆనకట్ట. అలాగే కృష్ణానదిని పెన్నానదిని కలిపి, కాలువలు, ఆన





కట్టలు కడతారు. తుంగభద్రను ఇంకాబాగా అరికట్టి రాయల సీమను రతనాలసీమగా చేస్తారు.


అన్నిటికంటే ముఖ్యం చదువుకదా! మన పెద్దలందరూ బానిస చదువులు చదువుకున్నారు. వారి ఆలోచనలుకూడా అలాగే వుంటాయి. అంచేత ఇకముందు, బాలరాజ్యంలో బాలలే మేష్టర్లు అవుతారు. బాలరాజ్యంలో పిల్లలే పెద్దలకు చదువు చెబుతారు.

అదుగో బొమ్మలోచూడు, పెద్దవాళ్లు ఎలాగ బుద్ధిగా పాఠాలు నేర్చుకుంటున్నారో! బాల ఇనస్పెక్టరుగారు బడి తనిఖీకివచ్చారు. కుర్చీలో కూర్చున్నారు. మేష్టారు పక్కనే నిలుచున్నారు.

“అబ్బాయీ! స్త్రీ ముఖమును వర్ణింపుము” అని బాల ఇనస్పెక్టరుగారు అడిగారు.

అంతలో, పెద్దలరాజ్యంలో విద్యాశాఖమంత్రిగా చేసిన ఒక పెద్ద చేతులు కట్టుకొని, నిలుచుని ఇలా వర్ణించాడు.

“ఆహా! ఆస్త్రీముఖం ఎంతో అందముగావుంది! వృత్తము వంటి ఆముఖం! దీర్ఘ చతురస్రాకారమువంటి ఆనుదురు! ముక్కోణ త్రిభుజమువంటి ఆముక్కు! ప్రశ్నార్థకమువంటి ఆచెవులు (?) సమానంతరములుగా వుండే ఆపళ్లు! బ్రాకెట్లవంటి ఆపెదిములు, చాపమువంటి కనుబొమ్మలు, పైథాగరస్ సిద్ధాంతమువలె సులువుగా ఆమె అందమును చాటుచున్నవి” – అన్నాడు.




ఇంతలో జాగ్రఫీ తెలిసిన ఇంకో పెద్దమనిషి లేచి ఇలాఅన్నాడు.

"ఆహా! ఆమె సైబేరియా మైదానంలాంటి హృదయం, పసిఫిక్ మహాసముద్రముకంటె లోతైన ఆకళ్లు, ఎవరెస్టు శిఖరాన్ని తలదన్నే ఆబుగ్గలు, చైనా దేశపు గోడవంటి ఆపెదిమలు" అంటూ వర్ణించాడు.

ఇంతలో సైన్సు తెలిసిన పెద్దమనిషి గబుక్కున లేచి.

"బలే! స్వచ్ఛమైన స్ఫటికమువంటి ముఖము, బీకరువంటి ఆమూతి, త్రాసువంటి ఆకళ్లు, టెస్టు ట్యూబులవంటి ఆముక్కు-కన్నాలూ - ఆహా! ఏమి అందము" అని కూర్చున్నాడు. ఇటువంటి వర్ణనలు వింటున్న ఆశాల ఇనస్పెక్టరునకు కోపంవచ్చి,


"ఏమండీ! ఈపెద్దలకు ఇంతేనా వచ్చును! వీళ్లందరూ పిడి దాసులు! మక్కీరాయుళ్లు. ఊహాజ్ఞానంలేదు. వీరికి కొత్త పద్ధతుల మీద పాఠాలు చెప్పాలి." అంటూ లేచి వెళ్లిపోయాడు.

ఇంతలో గంటవాగింది. కళ్లు తెరిచిచూశాను, మా టేబిలు మీద వున్న ఎలారం గడియారం మ్రోగుతోంది. "లే! లే! కలలు కంటున్నావా! పరీక్షలు దగ్గరకొచ్చాయి. చదువుకో!" అంటూ మా ఇద్దరినీ లేపింది.

# గుడ్లగూబ

బాలా!

గుడ్లగూబను నీవు ఎప్పుడైనా చూచావా? దాని పేరే దాని ఆకారం చెబుతుంది. గుడ్లగూబ బొమ్మరాయడం ఎలాగో తెలుసా?...ఇలాగ:




**గుడ్లగూబ ఎలాగ అరుస్తుందో ఏదీ అలాగే నువ్వుకూడా అరు.**

—డి. పి. నాగేంద్ర నాయుడు
(చిత్తూరు)

# నెలకో హస్తం

**కుర్రాడు**:—సార్! నాకు ప్రయివేటు చెప్పడానికి మీరు నెలకి ఎంత తీసుకుంటారో మా నాన్నగారు అడుగమన్నారు సార్!

**మేష్టారు**:—ఒక హస్తమని చెప్పు.

**కుర్రాడు**:—బాబోయ్! నెలకు ఒక హస్తమే! మా నాన్నగారికి రెండే హస్తాలు వున్నాయి సార్!

[హస్తము అంటే చెయ్యి అనే అర్ధము ఒకటి, ఇంకో అర్ధము 5 అని.]

—కె. విశ్వనాథం (గజపతినగరం)


# కారణాలు

ఒకడు సైకిల్ షాపు దగ్గరకు వెళ్లి! "ఈ పాత సైకిల్ కొనకపోవడానికి అనేక కారణాలున్నాయి. మొదటిది నా దగ్గర డబ్బులేదు. రెండవది..."

షాపువాడు: ఆగండి! ఆగండి! ఈ ఒక్క కారణం చాలు...

—ఎస్. సామ్రాజ్యం (మద్రాసు)

అందమైన అచ్చుపనులకు
"బాల" ప్రెస్సు
రాయపేట, మద్రాసు 14.



రత్నం
అతిమృదువైనది!
మైసూరు
శాండల్ సోప్

# చేపల దుకాణం కథ

రచన: తెన్నేటి అహల్యారాణి (హనుమకొండ)

[అందరి మాటలూ విన్న చేపల అచ్చన్నకి అఖరికి కలిగిన అవమానం గురించి బలేకథ]

అచ్చన్న అనే ఒక అమాయకుడు చేపలదుకాణం పెట్టేడ మార్కెటులో అనేకమంది అనేక దుకాణాలు పెట్టేరు. అందరు మంచి మంచి బోర్డులుకూడా తగిలించారు. చేపలదుకాణాల మాత్రం బోర్డులు లేవు!


అచ్చన్నకి ఒక ఆలోచన తట్టింది. "మనంకూడా మనదుకాణానికి ఒకబోర్డు తగిలిస్తే బేరాలు బలే బాగుంటాయి" అనుకున్నాడు. రూ. 30 ఇచ్చి ఒక బోర్డు రాయించాడు: "ఇచ్చట తాజా చేపలు అమ్మబడును" అని ఆ బోర్డుమీద అక్షరాలు రాయించాడు.




అమర్నాదు పొద్దున్నే చేపలు కొనడానికి ఒకడువచ్చాడు. కొత్త బోర్డు చూశాడు. మనసులో నవ్వుకున్నాడు. "ఏమయ్యా! నీవు బోర్డు తగిలించడం బాగా వుందికాని అందులో 'ఇచ్చట' అన్నమాట ఎందుకు? ఇచ్చ కాకపోతే ఎక్కడో అమ్ముతున్నావా? 'ఇచ్చట' అనేమా అనవసరం" అన్నాడు.

అచ్చయ్య, ఆసలహా బాగానే వుందనుకొని ఆమర్నాడు "ఇచ్చట" అనేమాట చెరిపించి, తిరిగి బోర్డు రాయించాడు.

ఇప్పుడు బోర్డుమీద "తాజా చేపలు అమ్మబడును." అనివుంది.




ఆమర్నాడు ఇంకో పెద్దమనిషి చేపలు కొనడానికివచ్చి బోర్డు చూశాడు. చూసి తనలో నవ్వుకున్నాడు.


"ఎందుకు నవ్వుతున్నావయ్యా?" అని చేపల అచ్చన్న అడిగాడు.

"ఓయి వెర్రివాడా! రాయించి రాయించి బోర్డు ఇలా రాయిస్తారా! చేపలు అమ్మడానికేగా ఇక్కడ పెట్టేవు? 'అమ్మబడును' అని ప్రత్యేకంగా బోర్డుమీద రాయాలా? ఆ మాట అనవసరం అని సలహా యిచ్చాడు.

ఔను, ఆమాటా నిజమే. అమ్మకానికి కాకపోతే తినడానికా అని మనసులో అనుకొని అచ్చన్న ఆబోర్డును తిరిగి రాయించాడు. ఈసారి బోర్డుమీద "తాజాచేపలు" అని మాత్రమే రాయించాడు.

ఆమర్నాడు ఇంకో పెద్దమనిషి వచ్చి చేపలు బేరంచేస్తూ ఆ కొత్తబోర్డు చూశాడు. "అదేమిటోయ్ అచ్చన్నా! ఈ బోర్డుమీద 'తాజాచేపలు' అని రాయించావు, తాజావి కాకపోతే కుళ్లిపోయిన చేపలు అమ్ముతున్నావా? కుళ్లుచేపలయితే ఫర్లాంగు దూరానికే

ంవు కొడతాయి. నీ దుకాణం ోనివి తాజాచేపలని అందరికీ తెలుసును. తిరిగి ఆ బోర్డుమీద 'తాజా' అని ఎందుకు? మాట అనవసరం." అని న్నాడు.




అచ్చన్న ఆమాటవిని నిజమే నుకున్నాడు. "తాజా" అన్న ాట చెరిపించి ఇంకో బోర్డు ాయించాడు. అందులో "చేప ు" అన్నమాట మాత్రమే ంది.

అమర్నాడు ఇంకో ఆసామీ దుకాణానికి వచ్చాడు. బోర్డు ాద "చేపలు" అని రాసివుంది. అదిచూచి పకపక నవ్వడ




మొదలెట్టాడు.

"ఓయ్ తెలివితక్కు గాడిదా! నువ్వు అమ్ముతున్న చేపలు కాకపోతే కప్పలు పాములు అమ్ముతున్నావా? కళ్లు వున్న ప్రతీవాడికీ నువ్వు చేపల అమ్ముతున్నావని తెలుసును వేరే దీనికి బోర్డు ఎందుకోయ్!' అంటూ నవ్వాడు.

"అవును, నిజమే. ఇ చేపలదుకాణం కాకపోతే ఇం మిటి? చేపలు అన్నమాట కూడా అనవసరం" అంటూ అమర్నాడ

అచ్చన్న ఆమాటకూడా చెరిపిం చేశాడు.

ఇక మిగిలింది ఏమిటి ? అక్షరాలు లేని ఖాళీ తెల్లని బోర్డు మిగిలింది. ఆ మర్నాడు ఇంకో పెద్దమనిషివచ్చి ఉత్త ఖాళీబోర్డు వుండడంచూసి: "ఓరి పిచ్చివాడా! అక్షరాలు లేని ఖాళీ బోర్డు ఎవరేనా తగిలిస్తారా ? ఈ ఖాళీబోర్డు తీసీ! తీసీ!" అన్నాడు.




అలాగే అదికూడా తీయించే శాడు ఆఖరికి.

నిజమే! చేపలదుకాణానికి బోర్డు ఎందుకు ? అనవసరమైన వేషాలకుపోతే ఇలాగే అవుతుంది. అచ్చన్న చేపల దుకాణంగురించి అందరూ చెప్పుకొని నవ్వుతున్నారు.

---

ముగ్గు ముగ్గు



— దేవకొండ విజయలక్ష్మి —

# లటుకు .!. చిటుకు.



చిటుకుకి వాళ్ల అమ్మా నాన్నా మంచి ముహూర్తంచూసి అక్షరాభ్యాసంచేశారు. అనాటినుంచీ చిటుకు ఎక్కడలేనిపుస్తకాలూ తీసి, పేజీలు తిరగేస్తూవుండేవాడు. ఒకనాడు వాళ్లనాన్న ఏదో పెద్ద పుస్తకం కొనితెచ్చారు. చిటుకు ఆపుస్తకం తీసి, ఒకమూల కూర్చొని పేజీలు ఊరికే తిరగేస్తున్నాడు. ఇంతలో లటుకు అక్కడకివచ్చాడు.

లటుకు :–ఏం వోయ్ చిటుకూ! అంత పెద్దపుస్తకం పట్టుకొని చూస్తున్నావు. నీకుచదవడం రాదే!

చిటుకు :–అవును. నాకు చదవడం రాదు లే!

లటుకు :–నీకు అక్షరాలు కూడ రాయడం రాదు.

చిటుకు :–అవును నాకు అక్షరాలురావు.


లటుకు :–నీకు పేజీలు అంకెలు చదవడం కూడా రాదు.

చిటుకు :–అవును.

లటుకు :–అయితే మహా తెలిసినట్టు ఆపుస్తకం పట్టుకున్నావేం?

చిటుకు :–ఓరి లటుకూ! ఇంతేనట్రా నీ తెలివి! ఇది బొమ్మలపుస్తకం!

# గళ్ళలో దొంగ



బాలా! ఈ గజిబిజి గళ్ళల్లో ఒక జామిపళ్ళదొంగ దాగున్నాడు. మాతోటలోని పళ్ళన్నీ కొరికి తినేస్తున్నాడు. వాడిని పట్టుకోవాలంటే చుక్కలుగల గళ్ళన్నీ పెన్సిలుతో నలుపుచెయ్యి. నీకే తెలుస్తుంది దొంగెవరో ?

—మందరపు బాల విఠల్ ప్రసాదరావు (రేలంగి)—

---

తండ్రి : ఏమిట్రా నూరీ ! గదిలో ఆ గోల !

నూరి : నేనూ చెల్లాయీ కలిసి ఆడుకుంటున్నాం !

తండ్రి : ఏమిట్రా ఆ ఆట ?

నూరి : దెబ్బలాట నాన్నగారూ !

—పి. వి. లక్ష్మణరావు (విజయనగరం)

# జర్మను పద్ధతి నేర్చుకో -

బాలా !

ఎక్కాలు సరిగా చదవక, కంఠతా పెట్టక, మనబాలలు చాలామంది, పెద్ద పెద్ద అంకెలతో హెచ్చవేయవలసి వచ్చినప్పుడు తప్పులు చేస్తూవుంటారు. అంచేత త్వరగా, సులువుగా. ఎక్కాల అవసరంలేకుండా హెచ్చవేసే కొత్తపద్ధతి చెప్పమని మీ మేష్టార్ని అడగండి. మీ మేష్టారికి తెలియకపోతే ఈ "బాల" ను వారికి చూపించండి.

ఇదుగో ఉదహరణ :-

| I | II |
|---|---|
| ~~266 × 135~~ | ~~128 × 410~~ |
| 133 — 270 ✓ | ~~64 — 820~~ |
| ~~66 — 540~~ | ~~32 — 1640~~ |
| 33 — 1080 ✓ | ~~16 — 3280~~ |
| ~~16 — 2160~~ | ~~8 — 6560~~ |
| ~~8 — 4320~~ | ~~4 — 13120~~ |
| ~~4 — 8640~~ | ~~2 — 26240~~ |
| ~~2 — 17280~~ | 1 — 52480 ✓ |
| 1 — 34560 ✓ | |
| 35910 | 52480 |

పరీక్షలు దగ్గరకొచ్చాయి !

లెక్కలు బాగా చేయండి !

## - గుణకారములో సులువులు

ఈ పక్క పేజీలో 266 ను 135 చేత గుణించమని ప్రశ్న వుందనుకుందాం. ఇప్పుడు ఏమిటి చేయాలంటే, ముందుగా 266 ని రెండుచేత భాగారించండి. 133 వస్తుందిగా! ఆ అంకెను దానిదిగువన వేయండి. తరువాత 133 ను రెండుచేత భాగారించండి. 66 వచ్చి, 1 మిగులుతుంది. ఆమిగిలిన అంకె వదిలేసి 66 వేయండి. అలాగే 2 చేత భాగారిస్తూ ఆఖరికి 1 టి వచ్చే వరకూ వరసగా వేయండి.

తరువాత 135 వుందిగా - దీనిని రెండుచేత గుణించండి. ఆవచ్చిన సంఖ్య దిగువనవేసి, దానిని తిరిగి రెండుచేత గుణిస్తూ అలాగ దిగువరకూ వేసుకురండి.

తరువాత ఏమిచేయాలో తెలుసా? ఎడమవేపు సరి సంఖ్యల వరుసలన్నీ కొట్టివేయాలి. అంటే 226 వరుస, 66 వరుస, 16 వరుస, 8, 4, 2 వరుసలు కొట్టివేయాలి. మిగిలిన వరుసలకు ఎదురుగావున్న 270, 1,080, 34,560 కూడితే 35,910 వస్తుంది.

రెండో ఉదహారణలో చూడండి. అన్నీ సరిసంఖ్యలే గనుక అన్నీ కొట్టివేయగా ఆఖరికి 1 టి ఎదురుగావున్న సంఖ్యే ఆన్సరు.

ఈపద్ధతి జర్మనీలోనూ, రష్యాలోను, వాడుకలో వుంది. మనంకూడా అలవాటు చేసుకుంటే సులువే!

సంపాదన: కె. బి. పూర్ణచంద్రరావు (దోకిపర్రు)

---

## గుణకారం చేసేటప్పుడు
## ఈ పద్ధతికూడా చూడండి.

# శివాజీ గర్వ భంగము

—నిష్టల నీలకంఠేశ్వరరావు (బరంపురం)—

బాలా!

ఎంతటి గొప్పవాడికైనాఒక్కొక్కప్పుడు ఒకవిధమయిన గర్వం పుడుతుంది. అందరికంటే తనే మహాగొప్ప అనిపిస్తుంది.

శివాజీ పేరు మీరు వినే వుంటారు. శివాజీ ఒక గొప్ప మహారాష్ట్ర వీరుడు. శివాజీపేరు చెబితే అందరికీ హడల్! అనేక దేశాలు జయించాడు. మహమ్మదీయ రాజులనుకూడా లొంగదీశాడు. పడమటి కనుమలలో అనేక దుర్గాలు, అనేక కోటలు కట్టించాడు.

ఒక్కొక కోట కట్టాలంటేలక్షలకొలది పనివాళ్లు కావాలి. శివాజీ అనేక లక్షల పనివాళ్లకు పని కలిగించాడు. అనేకమంది కూలిపనిచేసి బ్రతుకుతూ వుండేవారు.

ఒకనాడు శివాజీ ఒకకోట ఎదురుగా నిలబడి, మనసులో ఇలాగ అనుకుంటున్నాడు.

"ఆహా! నేను ఈ కోట కట్టించబట్టికదా ఇన్ని లక్షల కూలీలు బ్రతుకుతున్నారు. నేను ఈ కోటను కట్టించకపోతే వీళ్లందరూ మలమల మాడి చనిపోవలసినదేకదా!" అని గర్వంగా అనుకుంటున్నాడు.

ఇంతలోకీ, శివాజిని చూడడానికి అతని గురువు స్వామీ రామదాసు అక్కడికి వచ్చారు.

"శివాజీ! ఏమిటి అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావు?" అని స్వామీ రామదాసు అడిగారు.

శివాజీ ఆకూలివాళ్లని చూపిస్తూ "మహారాజ్! నేను లేకపోతే ఇందరు కూలీలు, ఇందరు పనివారు, ఇందరు సైనికుల గతి ఏమయి వుండేదోకదా!" అని గర్వంగా అన్నాడు. అప్పుడు ఆగురువు ఇలా అన్నారు.

"అవునవును, నీయంతటి మహానుభావుడు లేడు! నీవు లేక

పోతే వీళ్లందరూ చచ్చిపోయి వుందురు. వీళ్లేకాదు – అదుగో అటుచూడు" అంటూ ఆరామదాసు అక్కడ దగ్గరగా నిలుచున్న ఒకకూలీ మనిషిని పిలిచి ఓయీ! సుత్తితో ఈ రాతిని పగల గొట్టుము అని ఆజ్ఞాపించారు.

కూలి, ఆ రాతిని పగల గొట్టాడు. ఆరాతిలో ఒక కప్ప బెక బెక లాడుతూ, ఊపిరి తీస్తూ వుంది!

"శివాజీ! చూశావా! ఈ రాతిలో దూరి ఈకప్ప ఎన్నియేళ్ల నుంచో బ్రతికివుంది. నీవు ఈ రాజ్యానికి రాజువికాబట్టి కదా ఇది బ్రతికివుంది! నువ్వే దీనికి ఆహారము, నీరు పోశావు. నువ్వు లేకపోతే దీనిగతి ఏమయి వుండేదో! ఈదేశములోని ప్రతియొక్క ప్రాణి ఇలాగే నీమూలముననే బ్రతికివుంది" అని అన్నారు ఆగురువు.



శివాజీ తన తప్పు తెలుసుకున్నాడు. తన గర్వానికి సిగ్గుతెచ్చుకున్నాడు. గురువు రామదాసు కాళ్లమీదపడ్డాడు. స్వామీ రామదాసు శివాజిని ఆశీర్వదించి తన దారిని పోయారు.

(హిందీనుండి)

**తెలుసా**

ఈ ఏడు ఎస్. ఎస్. యల్. సీ. పరీక్షకు 68,000 మంది వెళ్లారు. నిరుడు కంటే ఈ యేడు 14,000 మంది ఎక్కువ విద్యార్థులు వెళ్లేరు. వీళ్లందరూ ప్యాసయితే వీరికి కావలసినన్ని కాలేజీలు లేవు! అంచేత ఎంతమందిని ఫెయిలు చేస్తారో పాపం!



# కోతి కోతే!

గేయకథ

—బెవర వీరభద్రరావు (యువసాహితీ సమితి)—

రాజుగా రొకనాడు
వేటకయి వెళ్లగ
పచార్లు చేస్తుండ
పట్టించె భటునిచే
పంతాన నొక కపిని.

దర్జాగ బట్టలను
దానికే కుట్టించి.

ధగధగా కత్తిని
దానికే యిప్పించి
మాటిమాటికి దాని
మంత్రిగా పిలచుచు
దర్బారులో కూడ
దానితో నాడును.


వేసవిలో ఒకనాడు
మధ్యాహ్న మందున
కపివరా! కపివరా!
కాయవలె సుమ్మి!
నిద్రబోయెద నేను
నీతిగా నుండుమా!
అనుచు పోయెను
నిద్రకు.

కిటికీల దూరుచు
కిచుకిచు మంచును
పావురమ్మొక్కటి
పంతాన అరచుచు
కపిగారి కెంతెంతో
కోపంబు తెప్పించె.
గ్రుడ్లెర్ర జేయుచు



కత్తినే త్రిప్పుచు
పావురమ్మును పట్టి
కోతియెగురుచు నుండె.
ఇంతలో అంతలో
ఈగ ఒక్కటివచ్చి
ఇంపుగా యెగురుచు
కపినేమి చూడక
రాజుమెడపై గల
హారమ్ము పైవ్రాలి
యెగురుచు వ్రాలుచు
కంటపడె కపిగారి.
పిట్టకూతను వినక
చిట్టిఈగను చూసి
గట్టిగా కత్తితో
పెట్టుమని వేసెనా
రాజుగారి శిరమున।
ఎగిరిన ఈగను
మరి మరి జూచుచు
తొందరతో నాకోతి
రెండు దెబ్బలువేసె!
రాజుప్రాణము పోయె।
సరదాగ బాలలూ।
సహవాస మొద్దోయి
చెడ్డ బాలులతోను,
చెడిపోవుదురు సుమీ।

ముగ్గు।



ముగ్గు।

—పెండ్యాల సీతాదేవి (బరంపురం)—

# ఏ మి టీ న్యా యా లు ?

కూర్పు : "మాధవరావు" (మదరాసు)

## 1. పంగ్వంధ న్యాయము :

"పంగ్వంధులు" అంటే కుంటివారు, గ్రుడ్డివారు అన్నమాట.

చాలా రోజులక్రితము ఒకరాజుగారు బీదవాళ్లందరికీ సంతర్పణ చేసి, వాళ్లకి "బట్టలూ, ధనం దానం చేస్తాను రండంౘ్రోయ్" అని చాటించాడు.

ఆ చాటింపువిని, వేలకొలది బీదవాళ్లు ఆ రాజుగారి పట్టణానికి బయలుదేరి వెళ్లారు. కాని, పాపం, ఒక కుంటివాడు, ఒక గ్రుడ్డివాడు మిగిలిపోయారు. కుంటివాడు నడవలేడు; గ్రుడ్డివాడికి దారి కనబడదు. ఎలాగ ?

వాళ్లిద్దరూ కలిసి ఒక ఆలోచనచేశారు. గ్రుడ్డివాడు కుంటివాడిని మోసుకొని తీసుకెళ్లడానికి. కుంటివాడు దారి చూపడానికి-ఈ విధంగా, ఇద్దరూ ఒకరికొకరు సహాయంతో రాజుగారి పట్టణం చేరుకున్నారు,

ఒకరికొకరు సహాయపడి, ఏ ఆటంకం లేకుండా పనిచేసుకుంటారో-దానికి పంగ్వంధన్యాయము అంటారు.

## 2. పయోముఖ విషకుంభ న్యాయము :

కుంభము అంటే కుండ.

ఒక కుండలో అడుగున అంతా విషంపోసి, పైకిమాత్రం పాలతోనింపివుంచుతే- ఆ కుండలోనివి పాలే అనుకుంటాముకదూ! అలాగే - పైకి తీపితీపిమాటలాడి, కడుపులో కపటం, కుళ్లువున్న మనుష్యులు, పైకి మంచివారిలాగే కనబడుతారు. కాని వాళ్లు

మనకి హానిచేస్తారు. అటువంటివారిని "పయోముఖ విష కుంభము" అంటాము.

## 3. బీజవృక్ష న్యాయము :

బీజము అంటే విత్తనము. వృక్షము అంటే చెట్టు. విత్తనముబట్టి చెట్టువచ్చిందా, చెట్టుబట్టి విత్తనంవచ్చిందా? ఏది ముందు వచ్చింది? ఏదిముందు పుట్టింది?

రాత్రిముందా పగలుముందా? గ్రుడ్డుముందా, కోడిపిల్ల ముందా?—

ఎదిముందు పుట్టిందో, ఏది ముందువచ్చిందో మనం చెప్పలేని వాటికి బీజవృక్ష న్యాయమంటారు.

## 4. దశము వివేక న్యాయము:

దీని అర్థము పదిమంది తెలివిగలవారు అని. ఇది ఎగతాళిగా ఉపయోగించినమాట. అంటే పదిమంది శుంఠలు అని అర్థం. దీనికి ఒక కథవుంది.

ఒకమాటు పరమానందయ్యగారు శిష్యులు(మొత్తం పదిమంది) ఒక ఏరుదాటవలసి వచ్చింది. అష్టకష్టాలూపడి, వాళ్లు ఆఏరుదాటి అవతలఒడ్డుకి వెళ్లారు. కాని, అందరూ క్షేమంగా వచ్చారో లేదో చూచుకుందామని లెక్కపెట్టడము ప్రారంభించారు. ఎవరు లెక్కపెట్టినా 9 మందే లెక్కవచ్చేది! ఒకడు తక్కువ అయేవాడు! ఏమిట్రా సంగతీ అని వాళ్లు కంగారు పడుతుండగా ఆదారినిబోయే ఒక పెద్దమనిషివచ్చి వాళ్లని లెక్కపెడితే 10 మంది లెక్కసరిగా వచ్చింది!

వాళ్లలో వాళ్లు లెక్కపెట్టేటప్పుడు లెక్కపెట్టినవాడు తనని లెక్కపెట్టుకునే వాడుకాడు! అలాటి పదిమంది తెలివితక్కువవాళ్లు కలుస్తే వాళ్లని ఈన్యాయంతో పోలుస్తారు.

కొందరు చెట్లను

ఎందుకు పూజిస్తారో ?

# రావి చెట్టు పూజ కథ

— రచన : —

క. రా. సూర్యనారాయణశాస్త్రి

అనగా అనగా ఒక వూరుంది. ఆవూరి చివర ఒక చెరువుంది. ఆ చెరువులోదిగి స్నానాలు చెయ్యటానికి వీలుగా ఒక గట్టున పావంచాలుఉన్నాయి. పావంచాలంటే మెట్లన్నమాట. ఆ మెట్లకి ఈ ప్రక్కనా ఆప్రక్కనా రెండు రావిచెట్లున్నాయి. రావిచెట్లనే అశ్వత్థ వృక్షాలంటారు. ఆవూళ్లో వాళ్లు చాలామంది రోజూ చెరువులో స్నానాలుచేసి వెడుతూంటారు. అల్లా ప్రతిరోజూ తప్పకుండా స్నానంచేసి వెళ్లేవారిలో రామయ్యగారొకరు. ఆయన స్నానంచేసి వెళ్లేటప్పుడు ఉట్టినే వెళ్లక ఆరెండురావిచెట్ల మొదటా కొన్ని నీళ్లుపోసి కొన్నిపువ్వులు వేసి వెడుతూంటాడు. ఏదయినా మానుతాడుకాని చెట్లకి నమస్కారంచేసి ప్రదక్షిణ చెయ్యకుండా ఆ బ్రాహ్మడుండలేదు. ఇల్లా కొన్నియేళ్లు వెళ్లిపోయాయి. ఒకరోజున స్నానంచేసి 'అశ్వత్థపూజ' చేసుకొని ఇంటికి వస్తున్నాడు రామయ్యగారు.

రామయ్యగారూ! అని ఎవరో పిలిచారు. తన చుట్టుప్రక్కల చాలాదూరం వరకూ ఎవరూలేరు. ఎవర్రా మనల్ని పిలుస్తున్నారూ! అని వెనకా ముందూ పరకాయించాడు. నేనండి బాబూ! వెంకణ్ణండి, అని మళ్లీ వినిపించింది. చిన్నతనంనుంచీ తనయింట్లోనే పాలేరుతనంచేసి నాలుగేళ్ల క్రితం చచ్చిపోయిన వెంకడు రామయ్యగారికి జ్ఞాపకం వచ్చాడు. వెంకడవా! ఎక్కడనుంచి మాట్లా

డుతున్నావురా! అన్నాడు ఆశ్చర్యంతో రామయ్యగారు.

బాబయ్యా! మీదగ్గరున్నంత కాలం నమ్మకంగా పనిచేసానని చెప్పి యమధర్మ రాజులుంగారు నన్ను యమభటుణ్ణిగా తీసుకున్నారండి. నేను గాలిలోనే ఉంటానండి. మీకు కనుపించనండి. అన్నాడు గాలిలో ఉన్న యమభటుడు వెంకడు. ఆపడంగా వాళ్లిద్దరూ ఇల్లా మాట్లాడుకున్నారు.

రా: అయితే వెంకా! నువ్వు యమ భటుణ్ణయ్యావంటున్నావు వెళ్లాడుకదా! వాడు చచ్చిపో వట మేమిటిరా!

వెం: ఏంటండి బాబయ్యా యముని ఆజ్ఞ అయిందంటే ఎ రుమాత్రం ఆగుతా రేంటండి ఎంతెల్లాంటి వాళ్ళయినా నిమ షంలో చచ్చిపోతారండి, మీర చూత్తూండండి, ఏం జరుగుద్దో

రా: అయితేనూ! వెంకా ఇల్లాచూడు! ఆలోకంలో ఏవి టేమిటో అనేక చిత్రాలు జరుగ తూంటాయి అంటారు. నిజమే నట్రా!

వెం: నిజం కాకపోవట మే



ఇల్లావచ్చావు! నన్ను గాని తీసుకుపోతా వేమిట్రా!

వెం: లేదండి బాబయ్యా! అదిగది లో! ఆ పొలంగట్టున కూర్చున్న కాపుల బ్బాయిని తీసుకురమ్మని మాదొర ఆజ్ఞండి!

రా: అమ్మయ్యా! అంతేగదా! అయితే వెంకా! ఇప్పుడే చద్దణ్ణంతట్ట నెత్తిన పెట్టుకొని గుండులాగ వాడు

టండి బాబూ! ఇప్పు డిప్పుడు జనం ఎక్కువై పోతున్నారండి, అనేకరకాల శిక్ష వేస్తున్నారండి, బాబూ! ఆపాపాలు చేసినవాళ్లు పడే బాధలు చూడలేక పోతున్నానండి. భూలోకంలో పాపం మరీ యెక్కువయి పోయిందండి.

రా: అది సరేగాని వెంకా! నాకో మారు ఆ యమలోకం చూడాలని ఉంది. చూపిస్తావుటరా!

వెం: అమ్మ బాబోయ్! మీరు యమలోకంలోకి రావటమేంటండి. మీలాంటి వాళ్ళకి పుణ్యలోకమేండి. అయినా మీరు గనుక చూడ దల్చుకుంటే నేనొకమార్గం చెప్తానండి. అల్లా చెయ్యొచ్చునండి. ఇయ్యాల శుక్కురారం కదాండి, వచ్చే శుక్కురారంకాక పైశుక్కురారంనాడు ఆవీధినున్న సుబ్బన్న గారింట్లో ముసలమ్మగారిని తీసుకువెళ్ళటానికి నేనే వత్తానండి. ఈలోపున మీకున్న అప్పులన్నీ ఒక్క కానీకూడా మిగలకుండా తీర్చేసుకుంటే ఆనాడు మిమ్మల్ని తీసుకెడతానండి, చూద్దురుగాని, దమ్మిడీ అయినా అప్పు లేకుండా అన్నీ జ్ఞాపకం తెచ్చుకుని తీర్చేస్తేనే మీరు నాతో రాగల్రండి, లేకపోతే లేదండి.

రా: అల్లాగేరా! దానికేం! తీర్చేస్తాను. ఒక్క మారు చూపిద్దూ!

వెం: అల్లాగేనండి. మరినే వెళ్లొత్తానండి. ఆకాపు ప్రాణాల్ని ఎల్లా తీసుకుపోతానో చూస్తూండండి, అని వెంకడు వెళ్లిపోయాడు.

రామయ్యగారి కిదంతా ఆశ్చర్యంగా ఉంది. ఏం జరుగుతుందో అని ఆ కాపుల కుర్రాడికేసే చూస్తున్నాడు.

ఆపొలంలో ఆ కాపుకుర్రాడు కడుపునిండా చద్దన్నం తిన్నాడు. దుక్కలాంటి రెండెద్దుల్ని నాగలి కాడికి కట్టి భూమిని దున్నటం ప్రారంభించాడు. దున్నుతూ దున్నుతూన్న ఎడ్లు రెండూ అమాంతంగా ఆగిపోయాయి. ఏయ్! ఏయ్! అని ఎన్నిమార్లు అన్నా కదల్లేదు. ఆపడంగా చేతులోఉన్న చాకు తీసుకుని దానోన్ని రెండూ దానోన్ని రెండూ తగిలించాడు. దాంతోటి ఆ ఎడ్లు రెండూ అతగాడిమీద ఎదురు

తిరిగి అంకె వెయ్యటం ప్రారంభించాయి. ఆ హడావిడిలో వాడు క్రింద పడిపోయాడు. నాగలికి భూమిని పెల్లగించడానికి ఉండే గునపంలాంటి 'ఆరు' లేదూ! ఆ ఆరు వాడి గుండెల్లో గుచ్చుకుంది. రామయ్యగారు నోరు తెరుచుకుని చూస్తూనే ఉన్నాడు. రామయ్య బాబో! చూసావా! తీసుకు పోతున్నాను జీవాన్ని, మళ్లీ శుక్రవారం తయారుగా ఉంటావుకదూ! అనే మాటలు గాలిలోంచి వినిపించి వెళ్లిపోయాయి.

ఆశ్చర్యంతో రామయ్యగారు కూడా ఇంటికి వచ్చాడు. ఈ సంగతి ఎవ్వరితోటీ చెప్పలేదు. తనకున్న అప్పులన్నీ తీర్చెయ్యటం ప్రారంభించాడు. ఒక్క కానీ కూడా బాకీలేదు. అని నిశ్చయం చేసుకుని శుక్రవారం కోసం ఎదురు చూస్తున్నాడు. శుక్రవారం వచ్చింది. ఆవీధిని సుబ్బన్నగారింట్లో ముసలమ్మకి ప్రాణం ఎప్పుడుపోతుందా! అని ఎదురు చూస్తూండగా అదికూడా పోయిందన్నారు.

సరే ఇంక వెంకడొస్తాడు కాబోలునని అనుకుంటూండగానే రామయ్యబాబూ! సిద్ధంగా ఉన్నావా! అనేమాటలు వినిపించాయి. ఊం! నేను సిద్ధంగానే ఉన్నాను, అన్నాడు రామయ్యగారు. ఏదయినా ఒక మంచి గదిచూచి ఆ గదిలో మీరు పడుకోండి, మీజీవాన్ని నేను తీసుకు వెడతాను, మళ్లీ మీరు రావటం రేపే, అంచేత ఈరోజు రోజంతా ఆ శరీరాన్ని ఎవ్వరూ కదపకుండా ఉండే ఏర్పాటు చేసుకోండి, అన్నాడు వెంకడు.

సరేనని ఇంట్లోకి వెళ్లి రామయ్యగారు నేనివ్వాళ ఈగదిలో పడుకుంటున్నాను, రేపటిదాకా నన్నెవ్వరూ లేపకండి. నాదగ్గరకెవ్వరూ రాకండి. అని ఒక గదిలోకివెళ్లి లోపలగడియ వేసుకుని పడుక్కున్నాడు. వెంకడు మెల్లిగా రామయ్యగారి జీవుణ్ణి తీసుకుని బయలుదేరాడు. ఓ! నదులూ కొండలూ అన్నీ దాటేస్తున్నారు. అనేక పెద్ద పెద్ద పట్టణాలు కనుపిస్తున్నాయి. వెళ్లగా వెళ్లగా అంతా చీకటి మయమయి పోతోంది. రామయ్య



బాబూ! ఇక్కడినుంచి మీాకేం కనుపించదు. దగ్గర కొచ్చేసాం. అన్నాడు వెంకడు రాక్షసుల లాంటి యమభటులు చాలా దూరం వెళ్లాక కనుపిస్తున్నారు. కొంతదూరం వెళ్లేసరికి ఎదురు గుండా ఒక ముసలాడు వీళ్లకి ఎదురుగా వచ్చాడు. తిన్నగా వీళ్లదగ్గరకి వచ్చి ఏం! రామయ్యబాబూ! వచ్చావా! ఎప్పుడొస్తావా! అని చూాస్తున్నాను. నాబాకీ తీర్చావుకావు. అన్నాడు. నీబాకీ ఏమిటి! నీకు నేనెందుకివ్వాలి! అన్నాడు రామయ్యగారు. మరిచిపోయావా! బాబూ! ఆనాడు సంతలో నీ జోడు తెగిపోతే నేను కుట్టిచ్చానుగదూ! డబ్బులు రేపిస్తానులేరా! అనలేదూ మీారు! అన్నాడతను.

ఓరి నువ్వట్రా! మాదిగ వీరాస్వామివా! అవును. నీకర్థణా ఇవ్వాలి. అమర్నాడు ఇద్దామనుక్కుంటూంటే ఆరోజు రాత్రే నువ్వు చచ్చిపోయావన్నారు. ఇంటికెళ్లి మీాఅబ్బాయిలకెవళ్లకయినా ఇచ్చేస్తానులే అన్నారు రామయ్యగారు. ఇంతట్లోకీ వెంకడు ఇదేమిటి రామయ్యబాబూ! ఇల్లాచేసావు? బాకీ ఏమీా ఉంచకూడదని నేను మొదటనే చెప్పలేదూ! ఇంక నిన్ను వీడు విడిచిపెట్టడు. నీవెనకాలే నా అర్థణా! నా అర్థణా! అని తగులుకుంటాడు. ఆ ద్వారంలోంచి నిన్ను అవతలకి తీసుకుపోనివ్వరు. మంచి చిక్కే తెచ్చిపెట్టావే! అన్నాడు.

మరేం చెయ్య మంటావురా! దానిమాట మరిచి పోయాను. ఇప్పు డిమ్మంటున్నాడు వీడు. నేనేమివ్వను ఇక్కడ! అయ్యో ఇంతదూరం వచ్చి తిరిగివెళ్లాలి కాబోలు! అని రామయ్యగారు విచారిస్తున్నారు.

ఇంతట్లోకే అక్కడికి ఇద్దరు మనుష్యులు వచ్చారు. బాగా విభూది రాసుకున్నారు, మంచి తేజస్సుతో ప్రకాశిస్తున్నారు. వాళ్లు ఆ మాదిగ వాడితో! ఒరేయ్! అబ్బీ ఆయన అర్ధణా మేమిస్తాం పుచ్చుకుంటావురా! అన్నారు. నాకు డబ్బెందుకు చెప్పులు కుట్టుకుంటానికి తోలు కావాలన్నాడు వాడు. సరే అయితే, మేము తోలు తీసుకు రాలేదు కనుక మా శరీరాల మీద తోలు వొలిచి ఇస్తాం. నీకు కావలసినంత తీసుకుని ఈయన్ని విడచి పెడతావా! అన్నారు. ఓ! అల్లాగే అన్నాడు వాడు. వెంటనే వెంకడిదగ్గర ఉన్న ఒక కత్తి తీసికొని ఇద్దరూ తమ తమ తొడలమీది తోళ్లు వలిచి ఇచ్చేసారు! వాడు సంతోషంతో వెళ్లిపోయాడు. పాపం ఈ బ్రాహ్మలెవరో అని రామయ్యగారు ఆలోచిస్తూంటే మే మెవరమో రేపు మీ రింటికి వచ్చాక తెలుస్తుంది. ఇప్పుడు మీరు ఋణవిముక్తు లయ్యారు. సంతోషంతో అంతా చూసి రండని వాళ్లు వెళ్లిపోయారు.

అక్కడుండే విశేషాలన్నీ చూపించి వెంకడు రామయ్యగారి జీవాన్ని తెచ్చి తెల్లారుకట్ట ఇంటి దగ్గర వదిలేశాడు. మర్నాడు ప్రొద్దున్న మామూలుగా లేచి రామయ్యగారు చెరువుకి స్నానానికి వెళ్లారు. స్నానంచేసి రావి చెట్లకి నీళ్లు పొయ్యబోతూంటే రెండుచెట్లకీకూడ మొదటినుంచి ఒకగజం ఎత్తున మూరెడేసి బెరడు చాకుతో కోసినట్టు ఊడిపోయి ఉంది. రెండుచెట్లకీ ఒకేలాగ ఉండటంచూసి ఏమిట్రా! ఇది అని ఆలోచిస్తూంటే యమలోకంలో నిన్న కనుపించిన మనుష్యులిద్దరూ వచ్చారు. వచ్చి, రామయ్యగారూ మేమే రావి చెట్లం. మీరు చిన్నప్పటినుంచీ మమ్మల్ని పూజించుతూండటం మూలాన్న మిమ్మల్ని మేము ఋణవిముక్తుల్ని చేసాం. ఇంక

మీారు చనిపోయిన తరువాత స్వర్గానికే వెడతారు. మమ్మల్ని నిత్యపూజ చేసేవాళ్లకి మేము సుఖాలు కలుగచేస్తాం. అనిచెప్పి మాయమైపోయారు. ఆయన ఈసంగతి ఊరంతా చెప్పాడు. అది దేశమంతా ప్రాకిపోయింది. ఆనాటినుంచీ 'అశ్వత్థ వృక్షం' అంటే మన దేశంలో ఎంతో పవిత్రమైనదిగా చూస్తూ వచ్చారు. ఇప్పటికీ చాలామంది 'అశ్వత్థ ప్రదక్షిణాలు, చేస్తూంటారు. అశ్వత్థపూజ చేస్తే చాలాపుణ్యాం వస్తుందట.

# పాయిగాని పాయికొక ఉత్తరం

కూర్పు : మధిర రామకృష్ణశాస్త్రి (నెగ్గిపూడి)

పాయిగాని పాయీ!

నువ్వు మీా నాన్నగారితో కారుగాని కారునకు కారుమీాద వెళ్లావుకదూ?

మీా నాన్నగారు నీకు పూసకాని పూస, కోడికాని కోడి ఇచ్చారుకదూ? మీా యింటివాడుకకి పూసకాని పూసకూడకొన్నారు కదూ? కారుగాని కారుకు పాయిగాని పాయి ఇచ్చారు కూడా!

నీతో మీా నాన్నగారు కల్లుకానికల్లు, పాకగానిపాక; బాయి కాని బాయి, సరస్సుకాని సరస్సు, వరంకాని వరంగూర్చి చెప్పారుగా! ఆతరువాత నువ్వు నీ స్నేహితులతో కుప్పగాని కుప్ప, చెక్కగాని చెక్క, మూతగాని మూత, ముండకాని ముండ మొదలయిన ఆటలు ఆడి ఇంటికి వస్తూవుంటే, చీకట్లో ఒక భామకాని భామ మీాద పడిందట! రాయికాని రాయి భయంకరమైన శబ్దం చేసిందట. ఆకాశం కారంగాని కారంగా వుందట!

ఎలాగైతేనేం పొద్దున్నే లేచి హారంకాని హారం, కారంగాని కారంచేసి బడికి పోయావట. నిజమేనా?

ఇట్లు,

కప్పకాని కప్ప.

# అమావాస్య కథ

సంపాదన : బొడ్డుపల్లి వెంకట మహాలక్ష్మీదేవి (కర్లపాలెము)

**ఇది బలేకథ బాలా!**

అనగా అనగా తిమ్మాపుర మనే పల్లెటూరులో చెంచమ్మ అని ఒక ముసలిది వుంది. ఆ ముసలిదాని కొడుకు నారాయణుడు. నారాయణుడుకి చదువూ సంధ్యాలేక ఉత్త బడుద్ధాయిలాగ పెరుగుతున్నాడు.

ఒకనాడు ఆ ముసిలిది కొడుకుని పిలిచి, "నాయినా! పొరుగూరిలో సోమయాజులుగారున్నారు. వారిని కొత్త అమావాస్య ఇంకా ఎన్నిరోజులుందో కనుక్కొనిరా" అని పంపింది.

మన నారాయణ బయలుదేరి పొరుగూరికి వెళ్లాడు. సోమయాజులుగారు పంచాంగం చూసి "ఇంకా పదిహేను రోజులుంది" అని చెప్పారు.

నారాయణ ఆమాట పట్టుకొని "ఇంకా 15 రోజులు; ఇంకా 15 రోజులు" అనుకుంటూ బయలుదేరి ఇంటిదారినే వస్తున్నాడు.

త్రోవలో ఒక చెరువుగట్టు మీద ఒక చేపలవాడు వలవేసుకొని కూర్చున్నాడు. పాపం, వాడు పదిహేనురోజులై అలాగ వలవేస్తున్నా ఒక్క చేప పిల్లయినా వలలో పడలేదు. ఆచేపలవాడు విసుగుతో "ఇంకెంత కాలానికి చేపలు పడతాయో!" అని అనుకుంటూ వుండగా, ఆ సమయానికే మన నారాయణ "ఇంకా 15 రోజులు; ఇంకా 15 రోజులు" అనుకుంటూ వస్తున్నాడు.



చేపలవాడికి బలేకోపం వచ్చింది. నారాయణుడి వీపు మీద నాలుగు వేసి వెధవా! అపశకునం పలుకుతావా! "ఇప్పుడే పట్టుకోవాలి" అను అన్నాడు.

నారాయణుడు భయపడి, మొదటి మాట వదిలి "ఇప్పుడే పట్టుకోవాలి! ఇప్పుడే పట్టుకోవాలి!" అంటూ అరుస్తూ పరుగెత్తాడు.


ఇంతలో కొందరు దొంగలు రాజుగారింట్లో ధనం మూటలు దొంగలాడి వస్తున్నారు. వాళ్ల ఎదురుగా మన నారాయణ "ఇప్పుడే పట్టుకోవాలి! ఇప్పుడే పట్టుకోవాలి!" అంటూ కేక వేశాడు.

దొంగలికి బలే కోపంవచ్చి: "వెధవాయా! మమ్మల్ని పట్టుకోమంటావా! అపశకునం మాటలు మానుతావా మానవా?" అంటూ నాలుగు వేసుకున్నారు.

నారాయణ భయపడి "బాబోయ్! కొట్టకండి. మీరేది అనమంటే అదే అంటాను" అన్నాడు.

"ఇదిగాక ఇంకొకటి!" అంటూ ఆశీర్వదించు. అలా ఆశీర్వదిస్తే మాకు ఇంకా ధనం మూటలు దొరుకుతాయి, అన్నారు.

నారాయణ, దొంగలు చెప్పినట్లుగానే, "ఇదిగాక ఇంకొకటి; ఇదిగాక ఇంకొకటి" అంటూ తన దారిని పోయాడు.



త్రోవలో కొంత దూరం వెళ్లేసరికి పాపం ఒక శవాన్ని మోసుకుంటూ కొందరు వస్తున్నారు. మన నారాయణ "ఇదిగాక ఇం



"అయ్యో! ఏమిచావు వచ్చి పడిందిరా!" అంటూ మన నారాయణ ఏడవగానే, పెళ్లి వాళ్లు పూరుకుం కొంకటి" అంటూ వాళ్లదగ్గరకి వచ్చేసరికి వాళ్లకి వొళ్లుమండి-వాడి వీపుమీద పది దెబ్బలు వేశారు.

"బాబోయ్! కొట్టకండి! కొట్టకండి! మీరెలాగ అనమం టారో చెప్పండి అలాగే అం టాను" అంటూ ఏడ్చాడు నారా యణ.

"అయ్యో! ఏమిచావు వచ్చి పడిందిరా!" అంటూ ఏడుస్తూ వెళ్లు అని వాళ్లు చెప్పారు.


మన నారాయణ ఈసారి ఈ కొత్తమాట పట్టుకొని "అయ్యో ఏమిచావు వచ్చిపడిందిరా! అయ్యో!" అంటూ ఏడుస్తూ వెళ్లాడు.

త్రోవలో ఇంకోచోట ఒక పెళ్లివారు, ఊరేగింపుతో వస్తు న్నారు.

టారా!

"అపశకునం వెధవా!" అంటూ వాడిని నాలుగు తన్నేరు.

"అయితే మీరు ఏమన మంటారో చెప్పండి!" అంటూ వేడుకున్నాడు నారాయణ.



"శుభం! శుభం!" అంటూ వెళ్లవోయ్ అన్నారు పెళ్లివారు.



సరే – "శుభం శుభం" "శుభం" "శుభం" అంటూ ప్రయాణం సాగించాడు.

ఆఖరికి ఎలాగైతేనే వాళ్లవూరు వచ్చాడు. వాళ్లవూళ్లో ఆ సమయానికే కొన్ని ఇళ్లు నిప్పు అంటుకొని తగలబడుతున్నాయి.

ఇళ్లు కాలిపోతుంటే మన నారాయణ "శుభం" "శుభం" అంటూ అరవడం మొదలెట్టాడు.

ఆ మాటలు విని ఆ ఇళ్ల వాళ్లు వూరుకుంటారా! వెధవా! మా ఇళ్లు కాలిపోతూ వుంటే "శుభం" అంటావా! అంటూ వాడి బుర్రమీద పరపర బాజాలు వాయించేశారు.

దెబ్బలతో వాళ్లంతా పచ్చి వులుసు అయిపోయింది. ఎలాగో అలాగ ఉటుకులు వేసుకుంటూ పరుగెత్తుకుంటూ ఇంట్లో పడ్డాడు.

పాపం, నారాయణ తల్లి చెంచమ్మ "ఏమిరా! నాయనా! అమావాస్య ఇంకా ఎన్నిరోజులున్నాయిరా!" అని అడిగింది.

"అదేమోగాని నా వాళ్లంతా అమావాస్య అయిపోయిందో!" అంటూ ఏడ్చాడు.

పాపం, ఆతల్లి జరిగినదంతా తెలుసుకొని, కొడుకు మూర్ఖత్వానికి విచారించింది. అందుకే సుమతీ శతకంలో "తొందరపడి ఏపనీ చేయకండిరా నాయనా! మంచి చెడ్డలు తెలుసుకొని ఏ పనైనా చేయండిరా బాబూ!" అని ఒక పద్యంవుంది :

వినదగు నెవ్వరు చెప్పిన;
విని నంతనె వేగపడగ
వివరింపదగున్;
కని, కల్ల, నిజము తెలిసిన
మనుజుడె పో నీతిపరుడు
మహిలో సుమతీ!

# వేగంగా రాకపోతే యింతే యింతే!




రచన : గ్రంధి కృష్ణ (అనకాపల్లి)

అబ్బా! ఎప్పుడు పండగ వస్తుందోకదా!
ఆ పండగముందే బావ రాడాయేమి?
ఇదుగో యీరైలులోనే వస్తాడు బావ
ఈసారి బావ ఏమిటితెస్తాడో పండక్కి
ఉబుసుపోకరైలుకేసి నడచుకవెళ్లాను
ఊరు బావలతో కలసీ ముచ్చటలాడుతు
ఎకా ఎకీని కలుసుకొని యింటికి వచ్చాడు
ఏంబావా! వచ్చావా? అంటూ తమ్ముడు నవ్వాడు
ఐతే ఈపండగ విశేషాలేమిటి పట్నంబావా?
ఒకరోజు ముందుగవస్తే బాగుండేదేమరి!
ఓ! బావా చూడు నా పండగ తడాఖా హే!
ఔనౌనంటూ యిచ్చిన కిల్లీ నమిలాడు
అంత తొందరగా రావటమెందుకు బాబ్జీ?
అః కిల్లీలో మిరపకాయ! నోరుమంట!




## జవహర్‌కి ఇంకో గండం తప్పింది!

అనువాదం: నూరిశెట్టి సాంబశివరావ్ బాబ్జి

ప్రపంచజ్ఞానం రాగానే అబ్బాయిలంతా తాము యేంచెయ్య తలచుకొన్నారో ముందుగా నిర్ణయించుకుంటారు. కాని జవహార్‌కి మాత్రం తను యేమవుతాడో తనకే తెలియలేదు. మొదట్లో అతను ఇండియన్ సివిల్ సర్వీసులో (ఐ. సి. యస్) ఆఫీసరవుదామనుకున్నాడు. కాని ఆ పరీక్షకి కూచునేందుకి అప్పటికతని వయసు చాలాచిన్న. నీకిది చాలాగమ్మత్తుగా వుంది కదూ, కుంకుం! జవహార్ తను యేప్రభుత్వంతో యుద్ధంచేసి దేశానికి స్వరాజ్యం తీసుకు రావాలనుకున్నాడో, ఆ ప్రభుత్వం క్రిందనే ఓసివిలు సర్వీసు ఉద్యోగస్థుడుగా ఓ తాబేదారుగా పనిచెయ్యాలని ఖాయ పెట్టుకున్నాడంటే విచిత్రమేగా! - కాని జవహార్ అప్పటికి చాలా చిన్నవాడవటం వల్ల యివన్నీ అంతలోతుగా ఆలోచించుకోలేదు. ఆ సివిలు సర్వీసు పరీక్షకి కూచోలేక పోగానే జవహార్ వాళ్లనాన్నలాగానే ప్లీడరు కావాలని నిశ్చయించుకున్నాడు. కేంబ్రిడ్జిలో చదువు పూర్తి కాగానే అతను ఇంగ్లాండు దేశానికి రాజధానీ నగరం లండన్ వెళ్లి అక్కడ ప్లీడరు చదువు మొదలెట్టాడు.


నీకు తెలీదుగాని, కుంకుం,

జవహార్ రాత్రీ పగలూ అంతా చదువులోనే గడిపేవాడు. కాని ...లవురోజులొచ్చాయంటే ...త్రం అతను చాలా సరదాగా వుండేవాడు. ఓమాటు అతను జర్మనీదేశం తాలూకు ముఖ్యపట్టణం బెర్లిన్‌లో వాళ్ల నాన్నగారితో వుండేప్పుడు అక్కడ కౌంటు జెప్లిన్ అనే ఆయన తను కొత్తగా కనిపెట్టిన గాలి ఓడమీద యెగుర్తూ వుండటం చూశాడు. కౌంటు జెప్లిన్ అంటే యెవరో తెలుసా, కుంకుం? ఆయన మొట్ట మొదట గాలిఓడనికని పెట్టిన గొప్పమనిషి. అందుకే ఆ గాలిఓడకి అతని పేరే పెట్టారు. ఆ కౌంటు జెప్లిన్ మొట్ట మొదటిసారిగా తన గాలి ఓడతో యెగరటం నిజంగా చాలా ...ంగుండే కదా! బెర్లిన్ పట్ట... ప్రజలందరికీ అది ఉప్పొంగి ...వగాలి ...క్కనీ

రాత్రి యింక చూచుకో, కుంకుం, బెర్లిన్ దేశంలో ఎక్కడచూసినా విందులే. టీ పార్టీలే! యెటు వెళ్లినా సంబరాల సందళ్లే — యే వేపుకెళ్లినా కిలకిల నవ్వులే! ఆ వేళ ఆనందం ఆకాశాన్నుంచి వడగళ్ల వానలాగ కురిసిందనుకో. అందరికీ కౌంటు బొమ్మలు పంచిపెట్టారు. జవహార్‌కికూడా ఒకటిచ్చారు. అది యిప్పటికికూడా అతని దగ్గిరుంది.

శకుంతలా మసాని
కుంకుంకి చెప్పినకథకి
అనుసరణ—

ఇంకోమారేమయిందో తెలుసా? — ఐరోపాలో నార్వే అనే మరోదేశంవుంది. అక్కడ అన్నీ పర్వతాలే. ఓ యింగ్లీషు నేస్తంతో తిరుగుతున్న రోజుల్లో చాలా విడ్డూరమైన గమ్మత్తు జరిగిందిలే. అదీయెంతో ప్రమాదమైంది. జవహారూ, అతని నేస్తం చాలా కోసులదూరం నడిచి నడిచి అలిసిపోయారు. ఒళ్లంతా యిసక మయం. ఆఖరికి వాళ్లిద్దరూ ఓహోటలుకి చేరుకున్నారు. వారిక్కావలసింది ముందు స్నానం, కాని ఆహోటలు యజమాని అక్కడ



స్నానానికి నీళ్లు లేవన్నాడు. కాని స్నానం యెలాగూ చెయ్యాలని అంతగా వుంటే దగ్గిరేవున్న యేట్లో స్నానం చెయ్యొచ్చునని కూడా చెప్పాడు. అదివిని వాళ్లిద్దరూ ఆయేటిదగ్గిరి కెళ్లారు. దాంట్లో నీరు రంయ్ రంయ్ మనుకుంటూ చాలా జోరుగా పారుతూంది. అక్కడికి దగ్గిరగానేవున్న ఓమంచు పర్వతం నించి వొస్తుందా యేరు. మొట్ట మొదట జవహార్ నీట్లోకి దిగాడు. కాని దిగేటప్పుడు పాపం అతనికాళ్లు జారిపోయినై. దాంతో అతను నీట్లో పడిపోయాడు. మంచుగడ్డలాగు చల్లగా వున్న ఆనీట్లో తను యేం చెయ్యాలో అతనికి పాలుపోలేదు. గబగబా పండేలు వేస

పరుగెత్తుకొస్తున

దాంతో

తోసుకెళి

నిమిప

గ

ప్రాణం కాపాడక పోయినట్ల యితే జవహర్ ఆయేట్లో మునిగి చచ్చిపోయేవాడు. ఎందుకంటే మరికొన్ని గజాలదూరం తర్వాత ఆనీరంతా ఓపెద్ద బండరాతి పైనించి చాలాక్రిందకి జలపాతం లాగు పడిపోతుంది. జలపాతం అంటే నీరు యెంతో యెత్తుమీద నించి యెంతో జోరుగా క్రిందికి పడిపోవడ మన్నమాట. జవహార్ కీ, అతనినేస్తంకీ యీసంగతి అప్పుడు తెలీదు. కాని దాన్ని చూడగానే జవహార్ కి గుండె లాగిపోయి నట్టయింది. చూశావా, అతని కెలాంటి గొప్పప్రమాదం తప్పిందో.!


—ఇంకా వుంది






# "రి" తో రేవెలుగులు

బాలా! ఈ దిగువ చక్రముచూడు. పెద్దగళ్లు పన్నెండున్నూ నెలలుఅనుకో. చిన్నగళ్లు ఇరవైనాలుగున్నూ పక్షాలు అనుకో. ఒక్కొక్క పక్షంలో అనగా చిన్న అంకె ఉన్న గడిలో ఒక్కొక్క అక్షరం రాయాలి. ఆ అక్షరం 'రి' తో కలిపి చదివితే ఈ క్రిందిమాటలకు సమాధానం రావాలి:




నిలువుమాటలు ఆఖరి అక్షరం "

1 కృష్ణుని అన్న; 2 సమయము; 8 ఇండియా భార్య; 4 తొండముగల పెద్దజంతువు; 5 నీరు; విభక్తి; 8 గర్వము; 9 ఇది సామానులుమో...చేస్తారు; 12 విష్ణుమూర్తి; 13 ఒకవిధ చేయూ పిండివంట; 16 అంటువ్యాధి; 1

యొక్క త్రాడు; 20 ఒకకత్తి; 21 పిండివంట విశేషము; 22 తాటకమ్మ... తడపలుతీస్తారు; 23 మార్గము; 24 నెమలి పింఛము.

బాలా! ఈ గళ్లు పూర్తిచేసేటప్పుడు ఇంకొకటి గమనించాలి. 1, 2 న్నూ 3, 4 న్నూ 5, 6 న్నూ ఇలా ప్రతి నెలలోవుండే రెండుపక్షాల గళ్లలోని అక్షరాలు కలిపి చదివితే వరుసగా యీ క్రింది అర్థాలువచ్చే మాటలు అవాలి.

## అడ్డం మాటలు

1 శ్రీరాముని భార్య, 2 నెమరువేయు జంతువు, 3 ప్రఖ్యాతి, 4 రక్షించు, 5 దీనిని పిల్లలుధరిస్తారు, 6 అగ్నిదేవునిభార్య, 7 బొంబాయి రాజధానిలో ఒక పట్టణము, 8 కసరత్తులో పేరుపడ్డ వ్యక్తి, 9 ఒక నది, 10 ఇది నీటియందు మొలుస్తుంది, 11 చిన్నపిల్లలను యీ పేరుతో భయపెడతారు, 12 సమీపము.

కూర్పు : సానెపు బుల్లెయ్య (అట్లపాడు)

(జవాబు అఖరు పేజీలో చూడు)



# దాగుడు నదులు

బాలా! ఈక్రింది మాటల్లో మనదేశంలోని కొన్ని పెద్ద నదులపేర్లున్నాయి. వాటిని నీవు తెలుసుకోగలవా?

1 ఆవుమేతకు ఆతుంగ భద్రంగా ఉంచు.

2 ఖాసిం, ధూమాన్ని పీలుస్తాడు.

3 నారదుణ్ణి బ్రహ్మ "పుత్రా!" అని పిలుస్తాడు.

4 దేవకీనందన కృష్ణా! అని భక్తులు కీర్తిస్తారు.

5 ఆమె కావేరిచ్చెయ్యి.

6 యమునికాయము నల్లనిరంగు.

7 రోషనారాబేగం గడుసరి!

8 పినాకిని ప్రార్థిస్తే కష్టాలు తొలుగుతాయి.

9 సరస్వతి చదువులరాణి.

10 సీత పతివ్రత.

11 ఆమె మహాన దీనత తోస్తుంది.

12 పాపా! ఇదుగో! దా! వరిపిండి రొట్టెపెడతా.

13 అనవసర యుద్ధ ప్రసక్తివద్దు!

14 బాలా! నీ నర్మద రహాసమున కర్థమేమి?

కూర్పు: సి. వి. ఆర్. శర్మ (నెల్లూరు) (జవాబు ఆఖరు పేజీలో చూడు)

---

# ఇందులో ఒక కథ వుంది!



బాలా! ఈపైమూడు బొమ్మల్లో ముచ్చటైన కథ వుంది. బొమ్మలు బాగాచూచి పోల్చుకో! లేకపోతే ఆఖరుపేజీలలో చూడు సమాధానం.

# కష్టే ఫలే!

రచన: కె. వెంకటసామిరెడ్డి (అరకొండ)

---

**కష్టపడి పనిచేసిన వారికి దేముడు ఎలాగో అలాగ సహాయం చేస్తాడు. ఈ కూలీ వెంకటేశం చరిత్ర చదవండి మీకే తెలుస్తుంది.**

కూలీ వెంకటేశం పూర్వం మహారాజా భగవత్ సింగ్ దగ్గర నౌఖరీ చేశాడు. ఇప్పుడు ఆనౌఖరీ మాని శ్రీ బుర్రయ్య శ్రేష్టివద్ద నౌఖరీ చేస్తున్నాడు.


ఒకనాడు ఒక వకీలుగారు "కూలీ వెంకటేశం ఎవరండీ" అంటూ అడుగుతూ వచ్చారు.

"నేనేనండీ వెంకటేశాన్ని. ఏమండీ?" అని వెంకటేశం అడిగాడు.

"పూర్వం నువ్వు రాజా భగవత్ సింగ్ దగ్గర పనిచేశావా?" అని వకీలు అడిగాడు.

"చిత్తం. పది సంవత్సరాలకు పైగా ఆయనక్రింద పనిచేశానండి. ఆరాజుగారు ఎందుకో లండన్ వెళ్ళారండి. ఆ తరువాత వారి గుమాస్తాలకు నాకు సరిపడక నేను నౌకరీ మానుకొని ఇప్పుడు ఈశ్రేష్టి గారిదగ్గర వున్నానండి" అని వెంకటేశం చెప్పాడు.

"సరే! ఇంద. నువ్వు పది సంవత్సరాలు విశ్వాసంగా పని చేసినందుకు నీకుబాకీవున్న జీతం రెండువేల రూపాయిలు తీసుకో! భగవత్ సింగ్ గారు లండనులో మరణించారు. వారి కుమారులు నీసంగతి తెలుసుకొని, నీకు జీతం ఇయ్యలేనందుకు విచారిస్తూ ఈ పైకం పంపేరు. ఈ 2,000 రూపాయిలునీవి. వీటితోనీవు సుఖంగా కాలం గడుపుకో" అని ఆవకీలు చెప్పి వెళ్ళిపోయాడు.



తలవని తలంపుగా వచ్చిన ఆధనం మూట ఎక్కడ దాచడం! శ్రేష్టిగారింట్లో దాస్తే, శ్రేష్టిగారి కొడుకు అదిచూచి లాక్కుంటాడు! ఎక్కడ దాచడమా అని ఉపాయం ఆలోచించాడు. ఆఁ! ఊరిబైట కాళికాదేవి గుడివుంది. అక్కడ దాచి, శ్రేష్టిగారి వద్ద తనకు రావలసిన జీతం పుచ్చుకొని, తన స్వంత గ్రామానికివెళ్లి హాయిగా బ్రతుకుదాం అనుకొన్నాడు కూలీ వెంకటేశం.

వెంటనే బయలుదేరి కాళికాలయంకి వెళ్ళాడు. అక్కడ కాళికాదేవి విగ్రహంవెనకన దాచేడు.

ఇదంతా మన శ్రేష్టిగారి కొడుకు అక్కడే ఒక గచ్చపొదలో దాగొని చూచాడు! పాపం! కూలీ వెంకటేశం వెళ్లిపోగానే ఆరూపాయిల సంచీ ఎత్తుకొని ఇంటికి పారిపోయాడు.

"నాన్నా! నాన్నా! ఇదిగో మన నౌఖరీ వెంకటేశం ఒకధనం మూట దొంగలాడేడు. అది నేను దొంగలాడి తెచ్చేశాను. ఇందు" అంటూ



ఆ రూపాయల సంచీని తన తండ్రి చేతులో పెట్టాడు.

ఇంతలో మన కూలీ వెంకటేశం అక్కడికి వస్తున్నాడని శ్రేష్టి ఆరూపాయిల సంచీ కనబడకుండా దాచేశాడు. కూలీ వెంకటేశం అన్నాడు.

"శ్రేష్టిగారూ! నేను తొందరపనిమీద మావూరు వెళ్ళాలి. తిరిగి రానేమో! నాకు రావలసిన జీతం ఇచ్చేస్తే రేపు ప్రొద్దుటే వెళ్ళిపోతాను" అన్నాడు.

కూలీ వెంకటేశం వెళ్లిపోతే బాగుండును అని చూస్తున్న మన శ్రేష్టి వెంటనే లెక్కలు చూచి వానికి రావలసిన ఇరవై రెండు రూపాయిల న్నర లెక్కపెట్టి ఇచ్చేశాడు.

కూలీ వెంకటేశం ఆసొమ్ము తన ఉత్తరీయంలో మూటకట్టుకున్నాడు. ఎప్పుడు తెల్లవారుతుందా అని ఆలోచిస్తూ రామనామ భజనచేస్తూ పడుకున్నాడు.

శ్రేష్టిచేతులో వున్న రెండు వేలరూపాయిల సంచీని శ్రేష్టి ఎక్కడ దాచడమా అంటూ ఆలోచించాడు.

ఇంట్లోనే దాస్తే, అర్ధరాత్రప్పుడు కూలీ వెంకటేశం లేచి దొంగలాడేస్తాడేమో అని అనుమానంతో శ్రేష్టి ఏంచేశాడో తెలుసా- తిన్నగా ఎవరికీ తెలియకుండా ఆకాళికాదేవి వెనకనే దాచేడు!

బాలా! తెలిసిందా గమ్మత్తు! కూలీ వెంకటేశం మొదట్లో ఆ రూపాయిలసంచీ అక్కడే దాచేడని పాపం శ్రేష్టికి తెలియదు. తనేదో మహా ఎవ్వరికీ తెలియకుండా వుండాలని అక్కడే దాచి ఇంటికి చక్కావచ్చి హాయిగా పడుకున్నాడు.



తెల్లారగానే కూలీ వెంక టేశం మామూలుగా లేచి, తన మూట ముల్లే పట్టుకొని తిన్నగా దేవిగుడికి వెళ్ళాడు. అక్కడే వున్న తన ధనం మూటను తీసు కొని ప్రయాణమయాడు.

కొన్నాళ్ళయాక శ్రేష్టికొడుకు తండ్రిని కొంతసొమ్ము అడిగాడు. శ్రేష్టి పిసనారి గనుక ఇవ్వన న్నాడు. ఆ రెండు వేల రూపాయిల కొనిది ఇమ్మని బలవంతం చేస్తూ 'ఆసొమ్ము ఎక్కడ దాచావు?'' అని అడిగాడు.

"ఎవ్వరికీ తెలియనిజాగాలొ కాళికాదేవి గుడిలో విగ్రహం వెనకాల దాచాను" అని తండ్రి చెప్పాడు.

"అయ్యో! అక్కడెందుక పెట్టావునాన్నా! నేను మొదట ఆమూటను అక్కడనుంచే దొం గలించి తెచ్చాను!" అ అన్నాడు.

ఇంకేముంది! తాము మోసం చేద్దా మనుకున్నారే గాని దేముడు ఆకూలీ వెంకటేశానికి ఎలాగ సహాయం చేశాడో చూశావా?


మీ బిడ్డ లివర్ అండ్ స్ప్లీను వ్యాధిచే బాధపడుచున్న యెడల వెంటనే

పాత్రుడుగారి

# బాలసంజీవిని

యీయండి.

ఇతర మందులన్నిటికన్న ఇది ప్రశస్తమని మీకే తెలియగలదు.

వివరములకు:

డా॥ పిల్లా పాపయ్యా పాత్రుడు అండ్ బ్రదరు,

11 దక్షిణమాడావీధి, మైలాపూరు, మదరాసు,

| కుంభకోణం బ్రాంచి; | తిరుచినాపల్లి బ్రాంచి; |
| --- | --- |
| నెం. 7, సారంగపాణి కోవిల్ | నెం. 15, పుగళైపిళ్ళై వీధి, |
| తూర్పువీధి. | తెప్పకోలం |

# అయ్యో! ముక్కు చితికింది!


రచన :
జగ్గువరపు | వెంకటేశ్వరరావు
(కొమరవోలు)

పనీ పాటాలేని
బాలుడు ఒకడు
పట్టాల వెంబడిబడి
పొరుగూరు పోవుచుండె.

దారిమధ్యలో వానికి
దాహంతీవ్రంగా వేసిందీ!
కొబ్బరికాయను కొట్టి
కడుపునిండా త్రాగాడు.

ఇంతలోనే రైలు
కొంతదూరాన కూసిందీ!

బాలుడది చూచి
పట్టాలమీద కాయను
పెట్టిప్రక్కన నిలబడి
ఇట్టెచోద్యం చూస్తున్నాడు!
అట్టెరైలు వచ్చిందీ!
ఇట్టె కాయఎగిరిందీ!
గట్టిగముక్కుకు తగిలిందీ!
సొట్టముక్కు అయిందీ!



# అమ్మ పెట్టేవి రెండూ!

రచన : దయిత రామలక్ష్మి ( రెల్లివలస )

సుభద్ర వాళ్లమ్మకి ఎంతో ముద్దు. "అమ్మా నాకు కానీ కావాలే!" అని ఏడుస్తే వెంటనే వాళ్ల అమ్మ పెట్టెలోంచి కానీతీసి ఇస్తుంది.

సుభద్ర ఇలాగ రోజూ కానులు అడిగి వేరుసెనక్కాయలు, బటానీలూ, చేగోడీలూ, ఇవీ, అవీ, నానా గత్తర బిత్తర చిరుతిళ్లు తింటూ వుండేది.

చిరుతిళ్లు తింటే ఎక్కడేనా ఆకలివేస్తుందా? సుభద్ర విస్తరి ముందు కూర్చొని సరిగా భోజనం చేసేదికాదు.

అమ్మకి కోపంవచ్చి, ఏమేసుభద్రా, అన్నం తింటావా వీపు మీద నాలుగు వెయ్యమన్నావా! అని బెదిరించింది.

అమ్మ ఎంత బెదిరించినా సుభద్ర అన్నం తినడానికి నానా అల్లరీ చేసేది. ఆఖరికి ఒకనాడు అమ్మ సుభద్ర వీపుమీద రెండు గుద్దులు గుద్దింది. ఆ దెబ్బకు జడిసి అన్నం తింది. అలాగే రోజూ అమ్మ పెట్టిన ఆ రెండు గుద్దులూ తింటేనేగాని సుభద్ర అన్నంతినేది కాదు. ఇది సుభద్రకి అలవాటయి పోయింది.

ఇలా కొంతకాలం అయిన తరువాత సుభద్ర పెరిగి పెద్దదయింది. పెళ్లికూడా అయింది. అత్తవారింటికి వెళ్లింది.

కొత్తకోడలుకి అత్తగారు వడ్డించింది. మామూలుగా విస్తట్లో అన్నీపెట్టారు. కాని మన సుభద్ర తింటేగా!

"ఏవమ్మా తినవూ?" అని అత్తగారు అడిగితే, అత్తా! అమ్మ పెట్టినవి రెండూ పెడితేనే తింటా అని చెప్పింది.

అప్పుడు ఆ అత్తగారు ఇలా అనుకుంది. "అయ్యో! వాళ్ల అమ్మ ప్రతీరోజూ ఏమిటిచేసి పెట్టేదోకదా? ఏ పిండివంటలు ఇష్టమో కదా!" అని అనుకొని అనేకరకాల పిండివంటలు పచ్చళ్లు ఇవీ, అవీ చేసి విస్తరి నిండా వడ్డించింది. అయినా ఆ



కోడలు "అయ్యో! మా అమ్మ పెట్టినవి రెండూ పడి తేనేగాని నేను ఇవి తినలేన ర్రోయ్" అని ఏడవడం మొదలెట్టింది.

వాళ్ల అమ్మ ఏ రెండూ పెట్టేదో ఈ అత్తగారికి తెలియక ఆఖరికి విసుగొచ్చి కోపంకూడా వచ్చింది. "తింటావా తినవా!" అంటూ గబగబ ఆ కోడలు వీపుమీద రెండుగుద్దులు గుద్దింది.

సుభద్రకి అవి అలవాటేగా! అమ్మ పెట్టినరెండూ తన వీపు మీద పడగానే, సుభద్ర సంతోషంతో గబగబ భోజనం చేసింది.

అత్తగారు ఈ సూత్రం కని పెట్టి, ప్రతీరోజు విస్తట్లో అన్నం పెట్టగానే, సుభద్ర వీపుమీద రెండుగుద్దులు వేసేది. ఆ రెండూ వీపుమీద పడగానే చక్కగా భోజనం చేసేది.

బాలా! బాగుందా ఈ అలవాటు. నీకుకూడా ఇటువంటి అలవాట్లు ఏమేనావుంటే "బాల"కి రాయి.

---

## ఛీ! ఛీ!

ఒకడు: ఒరేయ్! మా మేష్టారెప్పుడూ పిల్లలమీద ఛీ! ఛీ! అని విసుక్కుంటారురా!

ఇంకోడు: ఇదేనా నీ తెలివి? ఛీ అంటే చిరంజీవి అని అర్థం. తెలిసిందా?

ఇది ఒక మహారణ్యం! చాలా పెద్ద అడవి! అందులో పులులు, సింహాలు, వెలుగుబంట్లు, దుప్పులు, లేళ్ళు, కుందేళ్ళు, పాములు, కొండ చలువలు, అడవి పందులు ఎన్నో ఎన్నో వున్నాయి.

ఒకనాటి రాత్రి, అంతా నిశ్శబ్దం! ఎక్కడో దూరంగా నక్కల అరుపులు వినిపిస్తున్నాయి. అడవిలో ఒకచోట చిన్న గుంట వుంది. ఆ గుంటలో కొండవాగు నీరు ఎప్పుడూ వుంటుంది. ఆనీరు త్రాగడానికి అక్కడికి అడవి జంతువులు వస్తూవుంటాయి.

అక్కడే దగ్గరగా ఒక దట్టమైన పొదవుంది. ఆ పొదలో ఒక పెద్దకొండచలువ నిద్రపోతోంది. రాత్రి కాగానే, నక్కల అరుపులువినగానే కొండచలువకి తెలివి వచ్చింది. కందిగింజ లాంటి కళ్ళువిప్పి ఇటూ అటూ చూచింది. తన ఒళ్ళంతా బద్ధకం తీరేటట్టు ఒకసారి విరుచుకుంది. నాలిక ఒకటి రెండుసార్లు పైకి మిలమిల లాడించి చప్పరించింది. ఆకలి! కొండచలువకి బలే ఆకలి!




నాలుగు రోజుల క్రిందట గాబోలు, ఆకొండచలువ ఒక డజను పందికొక్కు పిల్లలను మ్రింగింది. ఆ ఆహారం జీర్ణం అయేవరకూ, ఆపొదలోనే పడుకుంది. కొండచలువలకి రోజులతో పనిలేదు. ఆకలివేయడమే ఒక గురుతు. బాగా కడుపునిండా తినడం, పడుకోడం. తిరిగి ఆకలి వేస్తే లేచి ఆహారంకోసం తిరగడం, ఇదీ వాటికి పని.

ఆ చెట్టుమీదకి ఒక ఊసరవిల్లి ప్రాకుతోంది.

సరర్ ర్ ర్ ర్ ర్!...బస్! ఆ ఊసరవిల్లి ఏదీ?

కొండచలువ కడుపులోవున్న కప్పని చూడడానికి వెళ్లింది!

ఇంతలో ఏమిటి జరిగిందను కున్నారు? పాపం, ఒక కుందేలు చెంగు చెంగున గెంతుకుంటూ, ఆ కొండ చలువవున్న చోటుకి వచ్చింది. అక్కడ కొండచలువ వున్నాడని పాపం ఆ కుందేలుకి తెలియదు. ఎదురుగావున్న ఒక వాకపళ్ల మొక్కవుంటే ఆ వాక పళ్లు తిందామని ఆ కుందేలు అటు వెళ్లింది. ఎవరు చెప్మా, తన వెనక కాలు పట్టుకున్నారూ! అరెరె, తనకాలు పట్టుకొని తనని వెనక్కి లాగేస్తున్నారు!

ఇంకెవరూ? కొండచలువ గారే! తన నోటిలోనికి ఆ కుం దేలుని లాక్కుంటోంది! నోరు "ఆ" అని తెరచి ఆ కుందేలుని మ్రింగుతోంది! ఒక్క అయిదు నిముషాల పెనగులాట! ఎలా గైతేనేం, కష్టంతో ఆకుందేలుని దిగ మ్రింగింది.

ఆఁ! ఇప్పుడు చూడు ఆ కొండచలువ కడుపు! ఒక కప్ప, ఒక ఊసరవిల్లి, ఒక కుందేలు - సగం నిండింది!...

అదుగో! ఒక చిరుతపులి ఆ గుంటదగ్గరికి వస్తోంది. దానిని కూడా మ్రింగితే ఆహా! ఎంత బాగుండును! కడుపు పూర్తిగా నిం డిపోతుంది. కాని ఆ కొండచలు వకి తెలుసును - చిరుత పులిని మింగలేదుగా! తన కడుపు పట్ట



కొండచలువ నిద్ర లేచింది. దానికి ఆహారం కావాలి! నాలిక మిలమిల పైకి ఆడించింది. ఎక్కడో దూరంగా కప్పల బెక బెక వినిపించింది. కొండచలువ వొళ్లు ఝల్లుమంది. సద్దున చప్పుడు చెయ్యకుండా ఆగడ్డిలోంచి ప్రాకి వెళ్లింది. కప్పల వాసనబట్టే కొండచలువకి వెంటనే తాను ఏ దిక్కుకి వెళ్లాలో తెలిసిపోయింది.


దట్టమైన ఆకులు, తీగెలు గల పొదలమధ్య, గడ్డిమీద చప్పుడు చేయకుండా ప్రాకుతోంది. అదుగో గుంట! ఆ గుంటలో నీళ్లు. ఆ నీళ్లకోసం అక్కడికి కప్పలు చేరాయి. ఆ కప్పల కోసం వచ్చింది మన కొండచలువ.

గట్టుమీద ఒక్కకప్ప, ఒక తూరీగను అప్పుడే తన నాలుకతో పట్టుకొని మ్రింగబోతోంది. ఇంతలో ఒక మెఱుపులాగ వచ్చిపడింది మన కొండచలువ.

ఏదీ? కప్పేదీ? ఇంకెక్కడి కప్ప?-కొండచలువని అడగండి చెప్తుంది. మనం ఒక చిన్న గులాబ్ జాంని మ్రింగినట్లు ఆ కప్పని మ్రింగింది కొండచలువ!

ఏనుగకి ఆకలివేసి ఒక వెలగకాయతింటే ఆకలి తీరుతుందా! ఏనుక్కి వెలక్కాయ లొట లొట! అలాగునే ఈ కొండచలువకి కప్ప ఏమూల?

విస్తట్లో ఊరగాయ నంచుకున్నట్లు, ఆకొండచలువకి ఆకప్ప కొంచెం రుచి కలిగించింది. దానితో ఇంకా ఆకలి హెచ్చింది. ఈసారి ఇంకేదేనా పెద్ద జంతువుని పట్టి మ్రింగాలి. ఇటూ అటూ తిరిగింది. తన కంటికి ఏమీ కనబడలేదు. కోపంగా ఇంకోవేపు వెళ్లింది. అదుగో!



వద్దూ! దానికి బదులు ఎవరైనా మనిషి దొరికితే, మనిషినిపట్టి మ్రింగవచ్చును!

ఇలా అనుకుంటూ వుండగానే ఆకొండ చలువకి నరవాసన కొట్టింది. ఆ చీకట్లో దగ్గరగానే మనుష్యుల అలజడి కలిగింది. ఎటువైపు చెప్మా! ఒక్క విసుఃరు గుండ్రంగా చుట్టింది. ఎదురుగా ఒక బెదరిపోయిన లేడిపిల్ల నిలుచోనివుంది. తలవని తలంపుగా తనకు దొరికిన ఆలేడిపిల్లని పట్టుకుంది. మూడు మెలికలు తిరిగి, ఆలేడిని తన పొడుగాటి శరీరంతో మూడు చుట్లు చుట్టింది. పాపం, ఆలేడిపిల్ల ఏదీ? కొండచలవ కౌగలింతలో పచ్చడి అయిపోయింది! మెల్ల మెల్లగా నింపాదిగా ఆలేడిపిల్లని తన నోటిలోనికి దిగమ్రింగుతోంది. ఒక అరగంట అయేసరికి, కొంత



చలువ ఇంక కదలలేనంత బరువుతో, పొట్టపగిలి పోయేటట్టువుంది.

ఇంతలో నరవాసన! ఎవరో మనుష్యులు తనకి దగ్గరగానే వస్తున్నారు. వాళ్లకి కనబడకుండా తప్పించుకోవాలి. కాని ఎలాగ? అంత బరువైన పొట్టతో చప్పున ప్రాకిపోవడం ఎలాగ?

పోనీ, ఆ మనిషిని కూడా మింగేద్దామా అని తన మనసులో అనుకుంటోంది ఆ కొండ చలువ. ఇంతలో తన మెడమీద ఏవో మూడు నూదులు గుచ్చుకున్నాయి మెడ పైకి ఎత్తలేకుండా!

కొండచలువకి కళ్లు మూతపడ్డాయి. మెడదు జిగేల్‌మంది! తెలివి తప్పిపోయింది. మరి మూడు రోజులకుగాని తెలివి రాలేదు. ఆకలి వేసింది. అప్పుడు తెలివివచ్చింది. కంది గింజల్లాంటి కళ్లు విప్పిచూసింది. సన్నని ఇనప గజాల పెట్టెలో వుంది!

బాలా! తెలిసిందా ఆకొండ చలువ ఇప్పుడు ఎక్కడుందో? "జూ"లో!

# ఎలాగ దివాలా తీశాడో! పాపం!

బాలా!

"స్వామి" అనే కుర్రాడు ఒకవ్యాపారం చేద్దామని కొంత సొమ్ము మదుపు పెట్టాడు.

వ్యాపారం బాగా జరుగుతోంది. మొదటిరోజునే ఎంత సొమ్ము మదుపుపెట్టాడో అంతసొమ్ము లాభంవచ్చింది! అలాగే ప్రతిరోజూనూ! "స్వామి"కి రోజుకి ఖర్చు ఎంతో తెలుసా? పాపం, ఒక్క పావలామాత్రం ఖర్చుచేసేవాడు. కాని, అతడు మూడురోజులు అలాగ వ్యాపారము చేయగా దివాలా తీశాడు!

అయ్యోపాపం! ఎలాగ దివాలా తీశాడో! మొదట ఎంత మదుపు పెట్టేడో చెప్పగలవా బాలా!

తెలియకపోతే జవాబుకోసం వెనకపేజీలలో చూడు.

—పి. అప్పలరాజురెడ్డి (వాల్తేరు)

# దొంగల నాయకుని చావు కథ

రచన : అయ్యగారి రాజశేఖరరావు. సికింద్రాబాదు (దక్కన్)

ఇది బహుకాలమునాటి కథ.

అప్పుడు కల్యాణ దిత్యుడనే రాజు రాజ్యమేలుతుండేవాడు. అతని రాజ్యము చాలా పెద్దది.

ఆరాజ్యంలో అజయకేతువు అని పేరుపొందిన ఒక గొప్ప బందిపోటు దొంగ వుండేవాడు. అతడు తన తోడు దొంగలతో రోజూ దార్లుకొడుతూ ఆ వచ్చిన సొమ్ముతో కాలం వెళ్లబుస్తూ వుండేవాడు. రాజుగారు ఎన్ని ప్రయత్నాలు చేసినా అజయుడు అతనికి దొరకలేదు. అప్పుడు రాజుగారేంచేసారంటే 'అజయునిపట్టి వొప్పజెప్పిన వారికి వేయి సువర్ణములు బహుమతి చేస్తా' నని చాటింపు వేయించాడు.

పర్వత మార్గానికి దగ్గరగా ఒక సెల ఏరు ప్రవహిస్తోంది. ఒకనాడు "అరుణ" అని పేరు గల ఒక కాపుకూతురు పశువులను తోలుకొని యింటికి వస్తోంది.

ఆ అమ్మాయికి సుమారు పది ఏళ్లుంటాయి. చూడ్డానికి చాలా అందంగా కూడా వుంటుంది. వచ్చేదారిన ఒక చెట్టుకింద ఒక బాటసారి అలసట తీసుకుంటున్నాడు. అతనికి ఇరువది ఐదేళ్లుంటాయి. ఏదో ఆలోచిస్తూ కూర్చున్నాడు. అరుణ అతనిని చూసి 'మీరెవరు' అని అడిగింది. 'నేను బాటసారిని' అని ఆపెద్దమనిషి జవాబిచ్చాడు.

మీరెక్కడికి వెళ్లుచున్నారు?

"నేనా? పర్వత గుహకు"

"మీపేరడుగవచ్చునా?"

"నాపేరా? నీకు చెప్పినా ప్రమాదము లేదు-నన్ను అజయకేతు వంటారు."

అరుణ అజయకేతువు పేరు వినగానే ఆశ్చర్యంతో "అజయకేతువు మీరేనా? శీఘ్రంగా వెళ్లిపొండి. ఛీ!-ఛీ!-దొంగ



తనము చేయవచ్చునా!" అని అమాయకంగా అంది.

అజయ కేతువు అరుణమాటలకి ఆశ్చర్యపడ్డాడు. అప్పుడు అతడు ఏమిటో ఆలోచించుకుంటూ వెళ్లిపోయాడు. ఆ రాత్రంతా అజయ కేతువు తన పర్వతగుహలో నిద్రపోకుండా జాగరణ చేసాడు. అతడుంటున్న గుహ చాలా విశాలమైనది. అందొకవైపు కత్తులు, బాకులు, బల్లెములు అమర్చబడి వున్నాయి. ఇంకోవైపు దోచి తెచ్చిన ధనము, రత్నములు, ఆభరణములు ఇంకా ఇలాటి వెన్నో రాసులు రాసులుగా పడి వున్నాయి. మరోవైపు దొంగల జట్టు, కవచ ఖడ్గాదులతో ఒళ్లు తెలీకుండా గురకలు తీస్తున్నారు. ఈ దొంగవృత్తితో ఐదేళ్లు గడిచేయి. కానీ ఎప్పుడు లేని విచారము నేడు అంతవిచార మెందుకో అజయునకు? సామాన్యపు కాపుబాలిక, "ఛీ! ఛీ! దొంగ తనము చేయవచ్చునా?" అనిదూషించింది! కానీ ఇంత సహజముగా, ఇంత స్పష్టముగా, ఇంత ఆదరముగా అతనిని తిట్టినవారు లేరు.

ఆ రాత్రంతా తను చేసిన లెక్కలేనన్ని దోపిడీలు, నరహత్యలు ఇంకా తనుచేసిన దారుణ దృశ్యాలు కళ్లకి కట్టినట్టు కనబడ్డాయి. వెంటనే కళ్లు గిర్రున తిరిగాయి. ఏడుపుకూడా వచ్చింది. చాలాసేపు ఏడ్చాడు కూడాను. జీవితంమీద విసుగు, అసహ్యం కూడా పుట్టుకొచ్చాయి. ఇంక తను జీవించడంకంటే చస్తేనే మేలనుకొన్నాడు. వెంటనే లేచి

భేరీ ప్రయోగించాడు. పడుకున్న దొంగల జట్టంతా గబగబ లేచి నుంచున్నారు. అప్పుడు అజయుడు వాళ్లతో తమకి కావలసిన ధనమంతా తీసుకొని అందరూ తమకిష్టమొచ్చిన ప్రదేశానికి వెళ్లి సుఖంగా వుండమన్నాడు. వాళ్లంతా అజయునితో తనెక్కడికి వెళ్ల దలచుకున్నావని అడిగారు. తన వుద్దేశంకూడా వారితో గంభీరంగా తెలియజేసాడు. వారిలో ఒక్కడుకూడా అజయుడు చెప్పిన మాటలకి వొప్పుకోలేదు. 'ఈ నాకడసారి ఆజ్ఞకు మీరు దయచేసి ఏమీ ఎదురు చెప్పకండి' అని మరీ మరీ బ్రతిమాలడంవల్ల వాళ్లు ఏమీ అనలేకపోయారు.

ఆరోజు చైత్ర సంక్రాంతి. జాము ప్రొద్దెక్కింది. కల్యాణాదిత్యుడు తన శిబిరమున కొలువు తీరియున్నాడు. సభంతా సభికులతో క్రిక్కిరిసివుంది. అప్పుడు ఒక ద్వారపాలకుడు వచ్చి "జయము జయము మహారాజులకు! బిచ్చగాడొకడు దర్శనార్థము వచ్చియున్నాడ" ని చెప్పాడు. మహారాజు "వానిని వెంటనే ప్రవేశపెట్టు" అని ఆజ్ఞ. అప్పుడు




బిచ్చగాడొకడు సభలోనికి వచ్చాడు. మహారాజు కతడు బిచ్చవాడుగా కనబడలేదు. అతనిని ఎగాదిగా చూసి 'మీ కేమి కావాలి?' అని అడిగాడు.

"మహారాజా! నేను బిచ్చానికి రాలేదు. దొంగల సేనాపతి యగు అజయకేతువు వార్తని తెలుపడానికి వచ్చాను" అని అన్నాడు.

"మీరు చెప్పినది నిజమని నిరూపింపగలరా?"

వెంటనే ఆబిచ్చగాడు తన

వేషమును తీసివేసి, "మహారాజా! నేనే ఆ అజయకేతువును" అని గంభీరముగా అన్నాడు. మహారాజు ఆశ్చర్యంతో అతనికేసి చూస్తూ కూర్చున్నాడు. సభలో గుసగుసలు బయలుదేరాయి.



అప్పుడు అజయకేతువు "మహారాజా! ఇంకా నా మీద నీకు నమ్మకంలేదా?" అని అడిగాడు.

"వుంది. ఇప్పుడు మాకు సంపూర్ణ విశ్వాసము కలిగింది" అన్నాడు మహారాజు.

"మరి ఇంకా ఆలస్యం దేనికి. నాకు తగినశిక్ష విధించండి" అన్నాడు అజయకేతువు.

అప్పుడు మహారాజు "దస్యువీరా! నీ అపరాధానికి మరణ దండనము విధింప వలసి యున్నది. కానీ ఈ విషయములో ఎవరైనా నీకు బదులుగా-"

"ఉన్నారు మహారాజా ఉన్నారు" అని ఒక బాలికా కంఠము వినబడింది. ఆ పిల్లే అరుణ! సభికులు, మహారాజు, అజయుడు ఆమెవైపు తేరపారి చూశారు. అప్పుడు ఆబాలిక మహారాజుతో అజయకేతువుకి బదులుగా తనకి ఆశిక్ష విధించమని వేడుకొంది. పాపం! ఆ బాలికను చూచేసరికి మహారాజుకి చాలా జాలివేసింది. "సరే నీకోసం ఇతనిని వదిలి పెడుతున్నాను. మీరిద్దరు ఎక్కడికైనా పోయి సుఖంగా వుండండి" అని చెప్పాడు. అరుణ మొహం సంతోషంతో వికసించింది. కానీ అజయుడు మాత్రం వొప్పుకోలేదు.


"మహారాజా! ఆఖరికి ఈ బాలిక కోసమైనా నేను జీవించ

దలచుకోలేదు. నాకు అసలైన స్వేచ్ఛ కావాలి" అంటూ తన మొలనుంచి చటుక్కున ఒక పదునైన బాకు నూడబెరికి తన గుండెలో బలంగా గుచ్చుకొన్నాడు! వెంటనే ఆ వీరుని దేహము క్రిందపడి ఆతడు చనిపోయాడు!

వెంటనే మహారాజు సింహాసనమునుండి క్రిందికి దిగి అతని వీరశరీరము నెత్తి పట్టుకొని కింద కూర్చున్నాడు. సభంతా హాహాకారము చేస్తోంది. అరుణ అతని పాదాలదగ్గిరగా రాతివిగ్రహంలా కూర్చుండి పోయింది! అజయునితోబాటు అరుణకూడా ప్రాణాలు విడిచింది!

మహారాజ కల్యాణాదిత్యుడు ఆపుణ్య ప్రదేశానికి 'సతీతీర్థమని' పేరు పెట్టాడు. అక్కడ ఈరోజున కూడా చైత్ర సంక్రాంతినాడు మహోత్సవములు జరుగుతూ వుంటాయి.

* పోలికలు! పోలికలు! *



గంట



గౌ - - - ?

రచన : క్రమధాటి జానకమ్మ (తిరుచ్చి)

# అజ్ గుడ్ విచిత్రగాధ...




అనువాదం : "బాపు"

## అయిన కథ

[అజ్ గుడ్ అనే యువరాజు ఉత్త పిరికివాడు. పట్టాభిషేకంనాడు, తాను సింహంతో పోరాడాలి. అది ఆదేశాచారం. అందుకు భయపడి అజ్ గుడ్ రాజ్యాన్నివదలి పారిపోయాడు. కాని ఎక్కడికెళ్లినా ప్రతిచోట సింహాల భయమే! ఆఖరికి ఒక అమీరురాజ్యం చేరుకున్నాడు. కాని అక్కడకూడా, ఆ అమీరు భవనాన్ని సింహాలు కాపలా కాస్తాయి, కుక్కల్లాగ. అజ్ గుడ్ కి గుండెనీరై, గదిలోనుంచి పైకిరాడు. ఆరాత్రి — ఇంక చదవండి]

అమీర్ వెళ్ళిపోగానే ఆగది తలుపులన్నీ గడియలు బిగించేశాడు. కిటికీలన్నీ జాగ్రత్తగా మూసేశాడు. పడుకున్నాడు కానీ నిద్రరావటంలేదు. సింహం బయట అటూ యిటూ పచారు చెయ్యడం విన్నాడు. ఒకమాటు తనగుండె దద్దరిల్లేట్టు గర్జిస్తూ గది తలుపుమీద కురికింది. పాపం మన అజ్ గూడ్ గుండెలుజారిపోయాయి. కాళ్ళు వణికి, చెమట పోసింది వళ్ళంతాను. నోటంబట మాట పెగల్లేదు. పాపం, సింహం తలుపు పగలకొట్టి తనమీద పడి చంపేస్తుం దనుకున్నాడు. కానీ అలాటిదేమీ జరగలేదు. బొలక్ కాసేపు మళ్ళీ పచారు చేసి మేడమీదకు వెళ్ళిపోయింది.

అజ్ గూడ్ అలాగే పడుకుని ఆలోచించడం మొదలెట్టాడు. తను తనరాజ్యంలో అపాయం అనుకుని పారిపోయి వచ్చాడు కానీ ఎక్కడకొచ్చినా హాయిగా నిశ్చింతగా వుండలేక పోతున్నాడు. అన్నిచోట్లా సింహాలున్నాయి! ఇంతలో తనమీద తనకే అసహ్యం వేసింది. రాచవంశంలో పిరికివాడిగా చెడపుట్టా ననుకున్నాడు. పెద్దలు ఏర్పరచిన

విధి నెరవేర్చకుండా పారిపోయి వచ్చినందుకు సిగ్గుతో కుమిలి పోయాడు. వెంటనే తన రాజ్యానికిపోయి తన ధర్మం నెరవేర్చ తలచుకున్నాడు.

మర్నాడు పొద్దున్న అమీర్ కి నిజంఅంతా చెప్పాడు. అమీర్ కూడా "నాయనా! ఇపుడు నువ్వుచేసేపని చాలా ఉత్తమం. నీకు తప్పక జయం కలుగుతుంది వెళ్ళిరా" అని వీడ్కోలు యిచ్చాడు. వెళ్ళేటపుడు రాకుమారియొక్క చక్కని ముఖం కనబడుతుం దేమోనని చూశాడుకాని ఆమె ఐపీలేదు.

దారిలో షైకు గుడారం దగ్గర కెళ్ళి, వున్నదున్నట్టు తెలిపాడు. తనకి వేటకిచ్చిన మేలు జాతి గుర్రాన్ని ఓమాటు తనివి తీరా చూచాడు. ఆగుర్రం తనదవుతే ఎంత బాగుంటుందో అనుకున్నాడు. సరే షైకుకి వెళ్ళొస్తానని చెప్పి బయలుదేరాడు.

తను మొదట వెళ్ళిన రైతు దగ్గరక్కూడా వెళ్ళి నిజమయిన కథంతా చెప్పాడు. తనుచేసిన తప్పిదాలు వప్పుకొన్నాడు. తను ఏంచెయ్య బోతున్నాడో కూడా చెప్పాడు. ఆరైతు ఎంతో సంతోషించి "వెళ్ళునాయనా! నీకు శుభం" అని పంపించాడు. వెళ్ళేటప్పుడు తను మళ్ళీ ఎవుడేనా అక్కడకొచ్చి ఇస్రిల్ యొక్క తీయనిపాటలు సింహాలొస్తాయని భయం లేకుండా కూర్చుని వింటానని, చెప్పాడు. అతనికి ఇస్రియల్ అంటేనూ అతని సంగీతం అంటేనూ అంత ప్రేమ ఏర్పడింది.

అజ్ గూడ్ తిన్నగా తన కోటకి వెళ్ళాడు. వజీరుతో తను సింహంతో పోరాడ్డానికి సిద్ధంగా వున్నానని చెప్పాడు. పాపం ఆ ముసలిమంత్రి యువరాజుని చూడ గానే ఆనందభాష్పాలతో కౌగలించుకున్నాడు.

అంతా సిద్ధపరిచారు. అజ్ గూడ్ ధైర్యంగా సింహంవున్న చోటుకి వెళ్ళాడు. యువరాజుని చూడగానే సింహం భయంకరంగా గర్జించింది. మెల్లిగా, కోరగా చూస్తూ అజ్ గూడ్ ని సమీపించింది. కానీ యిపుడు అతనికి భయం ఏకోశానా లేదుగా! ధైర్యంగా సింహం మొహంలోకి చూస్తూ బల్లెం




హం ఎదురుగా
ట్టుండి సింహం
ంతింది. మళ్ళీ
యువరాజు తల
. యువరాజు
చెయ్యకుండా
అతనిదగ్గర
కంగా అతని
లా నాకటం

వరాజా! నీవే
ంరా అని పిలి
వెంటా సిం
మ కుక్కలాగ
పుడు వజీరు

"చూశావా యువరాజా! ఈ సింహం మచ్చికది. కానీ యిది నీకు తెలియదు కనుక, సింహంతో పోరాడ్డానికి వెంటనే సిద్ధపడి నీధైర్య సాహసాలను తెలియబరిచావు. ఇపుడు అందరికీ, మహాధైర్య పురుషులయిన నీతాత ముత్తాతలు కూర్చున్న సింహాసనంమీద కూర్చుందుకు తగుదువని రుజువయింది.

ఇంకేముంది. అజ్ గుడ్ కి పట్టాభిషేకం, పరిచాన్‌తో వివాహం ఒకేరోజున జరిగింది. హాయిగావున్నారు.

(అఖరు)

## "లక్ష్మమ్మలు"

(బాల విలేఖరి)

నేను రెండు లక్ష్మమ్మలూ చూశాను. నాకు రెండూ బాగున్నాయి. దేనికి అదే బాగుంది. ప్రతిభావారి లక్ష్మమ్మలో హాస్యం ఎక్కువవుంది. యం. ఆర్. ఏ. వారి లక్ష్మమ్మ సీరియస్ గా వుంది. ప్రతిభావారి లక్ష్మమ్మలో బాల హాస్యనటుడు మాస్టర్ కుందు బాగా నటించాడు. యం. ఆర్. ఏ. దానిలో బేబీసుమిత్ర, మల్లిక బాగా నటించారు. పిల్లలకు ఇంకాఅవకాశం ఇస్తే ఎంతో బాగా నటించి ఫిల్ముకీర్తి కట్టిస్తారని నానమ్మకం. యం. ఆర్. ఏలో అట్లతద్దిపాటలో ఆడిన చిరంజీవులు అనిల్ (రాజా), మోహినీ (రాణీ) లు చాలా ముద్దుగా వున్నారు. ప్రతిభావారి ఫిలుంలో వేసిన బాలతార నారాయణి ఎంతో జాలిగా ఏడుపు వచ్చేటట్టు వేసింది. విజయ శంకర్ చాలాకీగా నటించాడు. దేనికి అదే బాగుంది గనుక రెండు ఫిలింలూ ఒకసారి అందరూ చూడవచ్చును.

## "బానిస పిల్ల"

(బొమ్మల కధ)

బుజ్జాయి రామ్ బొమ్మల కధల పుస్తకాలలోని మొదటి కధ "బానిసపిల్ల" పుస్తకం మాకార్యాలయం చేరింది. ఇందులో 80 బొమ్మలున్నాయి. మొదటి బొమ్మలో బానిసపిల్ల పెరీన్ నృత్యం చేస్తూ వున్నట్టుంది. ఆ అమ్మాయి కొరకు ఆ దేశపు సుల్తాను చూస్తూంటే ఇంతలో బందిపోటు దొంగ (జమల్) వచ్చి ఆ అమ్మాయిని ఎత్తుకో పోతాడు. తరువాత ఆ అమ్మాయి గతి ఏమయిందో అదంతా బొమ్మలు వరుసగా చూస్తూ వుంటే కధ తెలుస్తుంది. అట్టమీద మూడురంగుల బొమ్మ వుంది. అట్ట ఇంకా కొంచెం దళసరి కాగితం మీద వేస్తే బాగున్ను. ఇటువంటి బొమ్మల కధల పుస్తకాలు పిల్లలకు అవసరమే. పుస్తకం వెల 6 అణాలు. దొరకే చోటు, బుజ్జాయిరామ్ పబ్లికేషన్సు, టి. నగర్, మదరాసు. 17.

ప్రశ్న :- మన కన్ను ఎంతదూరంవరకూ చూడగలదు ?

జ :- చూపుకి పరిమితిలేదు. మనంచూచే వస్తువులు, మనంవుండే స్థలమునుబట్టి వుంటుంది. వెలుతురు వెళ్లేదూరంవరకూ చూడగలం. కోట్లకొద్దీ మైళ్ల దూరంలోవున్న నక్షత్రాలను చూడగలం.

ప్రశ్న :- కొన్నిచోట్ల నీటి వూటలు వేడిగా వస్తాయి. ఎందుచేత.

జ :- భూమి అడుగున కొన్నిచోట్ల అగ్నిలోయలు వుంటాయి. ఆ వేడికి, భూమిలోనుండి వచ్చు జలముకూడా వేడిగావుంటుంది.

ప్రశ్న :- పిల్లలకు పంచదార ఎందుకు ఇష్టము?

జ :- పిల్లలకు ఆటలంటే సరదా. ఆడుకోడానికి చురుకుదనం, బలం కావాలి. పంచదార తింటే వేగంగా ఆ చురుకుదనం పుట్టిస్తుందట. అంచేత పంచదార కోరుతారు. అలాగని పిల్లలు ఎక్కువగా పంచదార తినకూడదు. ఎక్కువగా తింటే జబ్బుకూడా చేస్తుంది.

ప్రశ్న :- రైలుబండి యొక్క స్పీడును నువ్వు రైలులో ప్రయాణంచేస్తూ చెప్పగలవా? ఎలాగ ?

జ :- రైలు నడుస్తున్నప్పుడు పట్టాల చప్పుడు అవుతుంది. నిముషానికి ఎన్ని "టక్" లు వినిపిస్తాయో, దానినిబట్టి స్పీడు చెప్పవచ్చును.

## ప్రశ్న :-నత్తకు కళ్లు ఎక్కడ వుంటాయి ?

జ :-నత్త తలమీద పొడుగ్గా రెండుకొమ్ములు వుంటాయి. ఆ కొమ్ముల కొనను దానికళ్లు వుంటాయి.

## ప్రశ్న :-సూర్యుని మనం తిన్నగా చూడలేమంటారు నిజమేనా ?

జ :-నిజమే. సూర్యుడు మనకి సుమారు 92,000,000 మైళ్ల దూరంలో వున్నాడు. సూర్యుడి కిరణం మనకంటిదగ్గరికి రావడానికి 8 నిముషాల 38 సెకండ్లు పట్టుతుంది. ఈ 8½ నిముషాలలో సూర్యుడు కొన్నిమైళ్లదూరం నడిచివుంటాడు. అంచేత మనం చూశాం అనుకున్నస్థలంలో సూర్యుడు లేనేలేడు!


# మేలైన కర్పూరం

గత యుద్ధం ఆరంభమైనప్పటినుంచి, మేలురకపు కర్పూరం బజారులలో సరిగా దొరకడంలేదు. అయితే ప్రసిద్ధిపొందిన వ్యాపారస్తులు మాత్రం మంచికర్పూరాన్ని ఎలాగైనా సంపాదించి అమ్ముతున్నారు. మంచికర్పూరం కావాలంటే 'గడియారంమార్కు కర్పూరం' అని అడగండి. గడియారం మార్కు కర్పూరం అన్నిషాపులలోను దొరుకుతుంది. లేదా, యీ క్రింది అడ్రసుకు వ్రాయండి.

గోపాల్జీ హాంప్షీ అండ్ కో.,

30. గోవిందప్పనాయక్ వీధి, * * జి. టి. మదరాసు.


# రెండు కొమ్మల చెట్టు కథ

— కాతా శివరామకృష్ణ (మదరాసు) —

ప్రవరపురం అనే పట్టణాన్ని ఒక రాజు పాలిస్తూండేవాడు. ఆరాజుకి విక్రముడు, విజయుడు అను పేర్లుగల కుమారులు గలరు. ఒకరోజు ఆరాజు తన కుమార్లను పిలిచి నాయన్లారా! దేశ సంచారము చేయుటవలన లోకజ్ఞానం కలుగుతుందని పెద్దలంటారు. కాబట్టి మీరు దేశసంచారము చేసిరండని చెప్పి రెండు మంచి గుఱ్ఱములను తెప్పించి చెఱొక గుఱ్ఱమిచ్చి పంపెను.

విక్రముడు, విజయుడు గుఱ్ఱములనెక్కి వాయు వేగముతో ఒక పట్టణము చేరుకొనిరి. ఆ పట్టణములో దక్షిణపు దిక్కున ఒకమఱ్ఱిచెట్టు ఉంది. ఆచెట్టుకు రెండేకొమ్మలు. విక్రముడు తూర్పు దిక్కుఉన్న కొమ్మవైపు, విజయుడు పడమరదిక్కు ఉన్న కొమ్మవైపు వెళ్ళారు. వారిద్దరు విడిపోయేప్పుడు, రెండు మొక్కలు నాటారు. విక్రముడు మల్లె మొక్క, విజయుడు రోజా మొక్కను నాటారు. మల్లె మొక్క వాడిపోతే విక్రముడికి ఆపదవచ్చినట్లు, రోజా మొక్క వాడిపోతే విజయుడికి ఆపదవచ్చినట్లు నిశ్చయించుకొన్నారు.

విక్రముడు వెళ్ళగా వెళ్ళగా ఆకొమ్మ ఒక భవనానికి తీసుకెళ్ళింది. ఆ భవనంలో పైమేడ మీద హంసతూలికా తల్పం మీద ఒక స్త్రీ కూర్చొనిఉంది. ఆస్త్రీ విక్రముని చూడగానే అయ్యో ఇక్కడికి ఎందుకు వచ్చావు, ఇది ఒక రాక్షస భవనము. నేను భువననగరపు రాజకుమార్తెను. నాపేరు శ్యామల. నేను చిన్నప్పుడు మేడమీద ఆడుకుంటూండగా, ఈ రాక్షసి నన్ను ఎత్తుకువచ్చి పెంచుతున్నది. నిన్ను నల్లినిచేసి నేను నా తలమీద పెట్టుకుంటాను. యుక్తిగా రాక్షసి ప్రాణం ఎక్కడుందో కనుక్కుంటాను. నీవు నాతలమీద ఉండి వింటూ ఉండు అని చెప్పి విక్రముని



వల్లిని చేయగానే రాక్షసి భవనంలోనికి ప్రవేశించింది. రాక్షసి రావటంచూచి శ్యామల ఏడవటం మొదలుపెట్టింది. రాక్షసి ఎందుకు ఏడుస్తున్నావని అడిగింది.

శ్యామల యిట్లా చెప్పింది. "నాకు నిన్నరాత్రి ఒకకల వచ్చింది. ఆకలలో నీవు చనిపోయినట్లు, నన్ను ఎవరో ఎత్తుకుపోయినట్లు వచ్చింది. నీవు పొద్దున్నే అడవికెళ్లావు, మళ్లీ రాత్రి ఎప్పుడో వస్తావు ఎట్లాగ మరి? నాకు భయమేయదూ!" అంది. రాక్షసి పెద్దగనవ్వి "నన్ను చంపాలంటే మానవ మాత్రుడు వల్లకాదు. ఎందుకంటే నాప్రాణం ఏడు సముద్రాలు దాటంగానే ఒకతాటిచెట్టు తొఱ్ఱలో ఒక చిలుకలో ఉంది. చిలుకను చంపితే నేను చస్తాను" అన్నది. వెంటనే శ్యామల, అయితే సప్తసముద్రాలు ఎవడు దాటలేడన్నమాట అంది. రాక్షసి యిప్పుడు మనముండే భవనానికి రెండు మైళ్ల దూరములో ఒక వేపచెట్టు ఉంది. ఆవేపచెట్టు ఆకు కాళ్ళకు రాసుకున్నారంటే సప్తసముద్రాలు దాటొచ్చు అనిచెప్పి గుఱక పెట్టి నిద్రపోయింది.

తెల్లవారంగానే రాక్షసి అడవికెళ్ళింది. శ్యామల, విక్రముణ్ని రాక్షసి ప్రాణం ఎక్కడ ఉందో చెప్పి, సప్తసముద్రాలు దాటటమెట్లాగో చెప్పి పంపింది.

విక్రముడు వేపాకు సహాయము వలన సప్తసముద్రాలు దాటాడు. కాని దురదృష్టవశాత్తు రాక్షసిప్రాణం ఉంచే తాటిచెట్టును ఒక పెద్ద, భయంకరమైన రాక్షసి కాపాలా కాస్తున్నది. ఆరాక్షసి విక్రముణ్ని

చూడగానే మేకపిల్లమీదకి పులి ఉరికినట్లు ఉరికింది. విక్రముడు రాక్షసిని ధైర్యంతో ఎదుర్కొన్నాడు. కాని రాక్షసిచేత చంపబడ్డాడు.

విజయుడు పడమరకొమ్మ మీదుగా వెళ్ళేప్పటికి ఒక పట్టణం కనపడ్డది. ఆపట్టణంలో పేదరాశిపెద్దమ్మదగ్గరకి వెళ్ళి పెద్దమ్మా, పెద్దమ్మా ఈ ఊర్లో విశేషాలేంటిఅనిఅడిగాడు. నాయనా! ఈ ఊరి రాజకుమార్తె కోట దగ్గరగా ఉండే కాలువను గుఱ్ఱముమీద ఎవరు దాటుతారో వాళ్ళను పెళ్ళి చేసుకుంటానని ప్రతిజ్ఞ చేసింది. ఆరాజకుమార్తె గొప్ప తాంత్రికురాలు. ఆ అమ్మాయిని పెండ్లాడావంటే నీకు ఎటువంటిపని అయినా సాధ్యమవుతుంది, అని పెద్దమ్మ చెప్పింది. విజయుడు తనదగ్గర ఉండే డబ్బుతో ఒక గుఱ్ఱం కొని ఆ



గుఱ్ఱము సహాయముతో కాలువను దాటాడు. వెంటనే రాజకుమార్తె అతనిని పెండ్లాడింది. ఆ రాజకుమార్తె పేరు సుమిత్ర.

సుమిత్ర దగ్గర ఒక ఉంగరము, పొగడదండ, ఒకచొక్కా ఉన్నాయి. ఉంగరము యొక్క సహాయముతో ప్రపంచంలో చీమ కదలిపోవటం కూడ చూడొచ్చు. పొగడదండ వాసన చూస్తే చచ్చినవాళ్ళు బ్రతుకుతారు. చొక్కా తొడుక్కొని ప్రపంచంలో ఏస్థలంలో ఉండాలనుకుంటే ఆస్థలంలో ఉంటారు. విజయుడు ఆ ఉంగరం దగ్గరకు వెళ్ళి మల్లెమొక్క ఎట్లా ఉంది అని అడిగాడు వెంటనే మల్లెమొక్క వాడిపోయినట్లు ఉంగరంలో కనుపించింది.

విజయుడు భయంతో విక్రముడెక్కడ ఉన్నాడు అని అడిగాడు. ఉంగరంలో విక్రముడు చచ్చిపోయినట్లు కనుపించింది. వెంటనే విజయుడు పొగడదండ తీసుకొని, చొక్కా తొడుక్కొని విక్రముడిదగ్గర ఉండాలి అనుకొనేటప్పటికి విక్రముడిదగ్గర ఉన్నాడు. పొగడదండ విక్రముడి ముక్కుదగ్గర పెట్టేటప్పటికి విక్రముడు నిద్రపోయి లేచినట్లు లేచాడు. విక్రముడు, విజయుడు ఇద్దరుకలసి తాటిచెట్టు దగ్గర కాపలాకాసే రాక్షసిని చంపి తాటిచెట్టు తొఱ్ఱలోఉన్న చిలుకను చంపేటప్పటికి అక్కడ రాక్షసి చనిపోయింది. విక్రముడు శ్యామలను పెండ్లాడేడు. విక్రముడు, విజయుడు శ్యామల, సుమిత్రలను వెంటబెట్టుకొని ప్రవరపురానికి వచ్చారు. ప్రవరపురంలో ప్రజలందరు చాల సంతోషించారు. విక్రముడు ప్రవరపురాన్ని పాలిస్తు, సుఖంగ కాలంగడిపాడు. విజయుడు, సుమిత్ర సహితంగా, సుమిత్ర తండ్రి (మామగారి) రాజ్యాన్ని ఏలుతున్నాడు.

---

**తెలుసా**

**1 చేతను 2 చేతను, 3, 4, 5, 6, 7, 8, 9 చేతను భాగారించబడే సంఖ్య ఏదో తెలుసా? 2520. ఇటువంటి సంఖ్యలు నీకింకా ఎన్ని తెలును?**

# ప్రశ్నలూ — జవాబులూ

ప్ర :-నేను పొట్టిగా వున్నాను. పొడుగ్గా అవాలంటే ఎలాగ?

—P. నరసింహామూర్తి (బుక్కరాయసముద్రం)

జ :-పొట్టివానికి పుట్టెడు బుద్ధులు. బాగా ఆలోచిస్తే నీకే ఏదైనా ఉపాయం తోస్తుంది.

ప్ర :-వర్షము కురిసేముందు మెఱుపులు వచ్చును. దానికి కారణం?

—M. సత్యప్రభావతి (కొత్తపల్లి)

జ :-మేఘముల రాపిడివలన విద్యుచ్ఛక్తి పుట్టుతుంది. అదే మెఱుపు.

ప్ర :-'బాల' ను ఇంగ్లీషులో కూడా ఎందుకు వేయరు?

—భాగీ రామలింగం శెట్టి (ఆదవాని)

జ :-ఇంట గెలిచి రచ్చ గెలవమన్నారు. "బాల" ముఖ్యంగా తెలుగుపిల్లల విజ్ఞానం వినోదంకొరకే పుట్టింది. ఇతర పిల్లల్నికూడా ఉద్ధరించే శక్తి బాలన్నయ్యకి లేదు.

ప్ర :-బ్రిటిషువారి కాలంలో బడి జీతాలు తక్కువగా వుండేవి. ఇప్పుడు పెరిగినవి ఎందుకండీ?

—తాడికొండ బేబీ సరోజినీ దేవి (నూతక్కి)

జ :-ఈరోజుల్లో అన్నివస్తువుల ధరలూ పెరిగాయి. అంచేత బడులు నడిపించే ఖర్చులుకూడా పెరిగాయి, గనుక జీతాలుకూడా సహజంగా పెరిగాయి.

ప్ర :-ఆకాశంలో రంగులు కనబడుటకు కారణం?

—P. S. B. కుమార్ (బొబ్బిలి)

జ :-ఆకాశంలోని తెల్ల మబ్బుల్లోని నీటితుంపరలగుండా సూర్యుని కిరణాలు వెళ్లేటప్పుడు ఆరంగులు కనిపిస్తాయి.

ప్ర :-భోజనం చేయగానే స్నానం చేస్తే అజీర్ణం చేస్తుందంటారు. నిజమేనా?

—గుం॥ వెం॥ రెడ్డిపంతులు (శ్రీకాకుళం)

జ :-భోజనం చేసినతరువాత, మన జీర్ణకోశమునకు కొంత విశ్రాంతి కావాలి. స్నానంచేస్తే అలసట వలన అజీర్ణం కలుగుతుంది.

ప్ర :-మనం ఎండలో నిలుచొని సూర్యునికేసి అలా తదేక దృష్టితో చూస్తే తుమ్ములు వస్తాయి. ఎందుచేత?

—అమలాపురపు వెంకటరావు (నర్సీపట్నం)

జ :-మన ముక్కులోని చర్మము చాలా పలచగా, సున్నితంగా వుంటుంది. సూర్యుని కిరణాలు ఆ నరాలకు

కితకితలు పెట్టినట్టు చేస్తాయి. అంచేత తుమ్ములు వస్తాయి.

**ప్ర :-ఆలశ్యం అమృతం విషం అంటారు, మళ్లీ "నిదానమే ప్రధాన" మనికూడా అంటారు. ఇందులో ఏది నిజం?**

**—K. నాగలక్ష్మి (మదనపల్లి)**

జ :-రెండూ నిజమే. కొన్ని పనులు అనవసరముగా ఆలస్యంచేస్తే, అవి జరగవు. కొన్ని పనులు నిదానంగా ఆలోచించి చేయాలి. ఏపనినైనా, నిదానంగా, అంటే బాగా ఆలోచించి, అది మంచిపని అయితే వెంటనే చేయాలి.

**ప్ర :-నీ ఫోటో "బాల" లో ఎందుకు వెయ్యవూ?**

**—ఠాకూర్ మహాదేవ సింగ్ (నాపడ)**

జ :-నేనే స్వయంగా వచ్చి బాలలందరినీ చూడాలని వుంది గనుక.

**ప్ర :-కొందరు గాయకులు, పాటను పాడుతూ తమచేతిని చెవిమీద పెట్టుకుంటారు. ఎందుకూ?**

**—జి. వీరభద్రుడు. (మదరాసు)**

జ :-ఆ పాట తనకి వినిపించకుండా చెవులు మూసుకుంటాడు. అంటే-అంత హాయిగా పైస్థాయిలో పాడుతున్నాడన్నమాట.

**ప్ర :-చిన్నతనంలో ఆలోచించిన కోరికలు పెద్దయింతరువాత నెరవేరుతాయా?**

**—బషీర్ ఖాన్ (అనకాపల్లి)**

జ :-అన్ని కోరికలూ నెరవేరవు తమ్ముడూ! నీకోరిక మంచిదయి, నీవు ఆకోరిక నెరవేరాలని పట్టుదలతోనూ, తెలివిగాను పనిచేస్తే, జరగవచ్చును. కష్టే ఫలే!

**ప్ర :-చదువుకుంటున్న బాలలు సినిమాలోకి దిగవచ్చునా?**

**—కోట శ్రీహరిరావు (బాపట్ల)**

జ :-చదువుకి భంగం కలుగకుండా దిగొచ్చు.

**ప్ర :-అన్నయ్యా! వంకాయ; టెంకాయ-ఈ రెండు మాటలకు సరియైన ఇంకా ఒక మాట ఏమి?**

**—చెన్నూరు పుష్పరాణి (మదరాసు)**

జ :-లెంపకాయగా లేక చెంపకాయా! ఈ రెండిట్లో నీకేది ఇష్టమయితే అది.

**ప్ర :-మనకి తెనుగు అక్షరాలు చెప్పేటప్పుడు "ఞ" "ఙ" లు చెప్తారు. కాని, పైతరగతులలో పుస్తకాల్లో అవి ఎక్కడా రావేమండీ?**

**—చిట్టూరి గిరిజ (మచిలీపట్నం)**

జ :-రాక పోవడమే మంచిది. బ్రతికాం!

ప్ర :-పెన్నులో సిరా అయి పోగానే ఎందుకు కక్కుతుంది?

—యం. పద్మకుమారి (గుంటూరు)

జ :-పెన్ను గొట్టంలోనికి గాలిదూరి, ఒత్తిడివలన సిరాకక్కుతుంది.

ప్ర :-చీట్లపేక ఆడకూడదని చెప్పి, పెద్దవాళ్లే ఆడుతారు. కారణం?

—యం. సూర్యారావు (విజయనగరం)

జ :-పెద్దవాళ్లు ఆడిచెడిపోతే ఫరవాలేదు. పిల్లలు చెడిపోకూడదు.

ప్ర :-మనకి మెడమీద, చంకలలోను కిత కితలు వుంటాయి. తక్కిన శరీరభాగములలో కిత కితలు పెట్టవు ఎంచేత?

—Ch. విజయబాబు (చిత్రాడ)

జ :-కొందరికి ఎక్కడ కిత కితలు పెట్టినా నవ్వుతారు. శరీరం సున్నితంగా వుంటే కితకితలు వుంటాయి. ఏభాగం మనంసాధారణంగాముట్టుకోమో ఆభాగంకి కితకితలు ఎక్కువగా వుంటాయి. ఇదిమనిషితత్వాన్ని బట్టి కూడా వుంటుంది. ఉత్త మొఱడు శరీరానికి కితకితలు ఎక్కడా వుండవు!

ప్ర : శ్రీమహాలక్ష్మమ్మ ఫిలింలో యాక్టు చేసిన మాష్టర్ కుందు ఎవరండీ? ఆ అబ్బాయి ఇంకా ఏదేనా ఫిలుంలో యాక్టుచేశాడా?

—యం. రాజామణి (ఛత్రపురం)

జ -: మాష్టరు కుందు మదరాసు కేసరీ హైస్కూలులో రెండవ ఫారం చదువుతున్నాడు. వాహినివారి గుణసుందరి కథలో అంజనం వేసిన అబ్బాయి మాష్టరుకుందే! భరణివారి లైలామజ్నూలో బడి సీనులో కూడా వున్నాడు.

ప్ర :-ప్రపంచములో హాకీలో విఖ్యాతిగన్న ఆట గాండ్రు ఏ దేశములో వున్నారు?

—A. రాజరాజేశ్వరి (తాతానగరము)

జ :-ప్రపంచం అంతటిలోనూ హాకీ ఆటలో మన హిందు దేశమే విఖ్యాతి చెందింది.

## దివాలా వ్యాపారి (జవాబు)

| | |
|---|---|
| | రు అ పై |
| మొదట [illegible] పెట్టిన సొమ్ము | 0-3-6 |
| మొదటిదినము లాభము | 0-3-6 |
| మొత్తము తనదగ్గరనున్న సొమ్ము | 0-7-0 |
| మొదటి దినముఖర్చు | 0-4-0 |
| మిగిలినసొమ్ము | 0-3-0 |
| రెండవదినము లాభము | 0-3-0 |
| మొత్తము తనదగ్గర నున్న సొమ్ము | 0-6-0 |
| రెండవదినముఖర్చు | 0-4-0 |
| మిగిలినసొమ్ము | 0-2-0 |
| మూడవదినము లాభము | 0-2-0 |
| మొత్తము తనదగ్గరనున్న సొమ్ము | 0-4-0 |
| మూడవదినముఖర్చు | 0-4-0 |
| దివాలా తీసేశాను | 0-0-0 |

## 'కీ' తో రేవెలుగులు (జవాబు)

1. సీత ; 2. మేక ; 3. వాసి ; 4. ఓము ; 5. లాగు ; 6. స్వాహా ; 7. పూనా ; 8. గామా ; 9. మహా; 10. నాచు ; 11. బూచీ ; 12. దాపు.

## ఇందులో కథవుంది.

### (జవాబు)

రాము సోము ఫుట్‌బాల్ ఆడుతున్నారు. సోము గోలుకాస్తున్నాడు. బంతి గోలుదగ్గర కొచ్చింది. సోము బంతిని చేత్తో పట్టుకున్నాడు. రాము, సోము నిక్కరు పట్టుకున్నాడు. ఈసంగతి సోముకి తెలియదు. బంతితో పరుగెత్తాడు. నిక్కరు విడిపోయి రాము చేతిలోనికి ఊడివచ్చింది. సోము చేతిలో బంతి! రాము చేతిలో నిక్కరు!

అందరూ [illegible]నవ్వారు.


# * మంచి ఇంగువ *

*

మంచిరకపు ఇంగువదొరకడం చాలాకష్టం. మేలైన ఇంగువ ఎక్కడ దొరుకుతుందో చాలామందికి తెలియదు. మంచి ఇంగువను ఉపయోగించకపోతే, ఇంగువనువాడిన ప్రయోజనమే లేదు. మంచి ఇంగువ కావాలంటే 'తిలక్ మార్కు' ఇంగువ కొనండి. తిలక్ మార్కు ఇంగువ అన్నిదుకాణాలలోను దొరుకుతుంది. లేదా యీక్రింది అడ్రసుకు వ్రాయండి.

గోపాల్‌జీ చాంపషీ అండ్ కో.,

80, గోవిందప్పనాయక్ వీధి * * జి. టి. మదరాసు.

## తాడిపత్రి ఈశ్వర విద్యార్థి సంఘము :

ఈ సంఘం గత ఒక సంవత్సరము నుండీ నడుచుచున్నది. "తొలకరి" అనే చేవ్రాత పత్రికనుకూడా నడుపుచున్నారు. ఒక పుస్తక భాండాగారము కూడావుంది. శ్రీ [illegible]న శాస్త్రులువారు చాలా సహాయము చేయుచున్నారు.

## అయ్యన్నపేట శ్రీ బాలభారతీ సంఘం :

ఈ సంఘం మార్చి 1వ తేదీని పెట్టబడింది. ఈ సంఘమున శ్రీ పిన్నింటి మారన్న, సూర్యనారాయణ, కె. గురుమూర్తిగార్లు నడుపుచున్నారు.

---

## లేపాక్షి ఎలిమెంటరీ పాఠశాల బాల సరస్వతీ సంఘము :

ఈ సంఘము మార్చి 1వ తేదీని సమావేశమై శ్రీ L. సుందరరావును అధ్యక్షులుగను శ్రీ D. సుబ్బరాయప్పను కార్యదర్శిగను ఎన్నుకొనిరి. ప్రతి తరగతినుండి ఒక మెంబరు ఎన్నుకోబడ్డారు. భీమవరం నేతాజీ బాలసంఘం వారు "వీరబాల" అనే వ్రాత పత్రిక నడుపుచున్నారు. శారదా బాల సంఘమువారు "సరస్వతి" అనే వ్రాత పత్రికను నడుపుచున్నారు.

## అయితంపూడి నెహ్రూ బాల సంఘం :

ఈ సంఘము ఫిబ్రవరి 1 తేదీన స్థాపించబడింది. శ్రీ ఇవటూరి మల్లికార్జునరావు, సుబ్రహ్మణ్యం, సూర్య

ప్రకాశరావుగారలు నడుపుచున్నారు. పిల్లల పత్రికలు కొనుచున్నారు.

### కాళమనాయుడుపేట బోర్డు స్కూలు :

మార్చి 15 తేదీని వార్షికోత్సవం జరిగింది. ఉదయం 9 గంటలకు ఆటల పందెము పెట్టారు. సాయంకాలము పెద్ద సభ జరిగింది. జిల్లాలోని ప్రముఖులు వచ్చారు.

### బాపూజీ బాలసంఘం : విజయనగరం

ఈ సంఘమువారు శివరాత్రినాడు శ్రీ పసువర్తి వీరభద్రస్వామివారి ఇంటి దగ్గర నాటికలు ప్రదర్శించిరి. మార్చి 8 తేదీని సభలో చెల్లపిల్ల తాతగారి మరణమునకు సంతాపము తెలియజేసిరి. ఈ ఏప్రిల్ నుండీ హిందీ నేర్చుకోవాలని తీర్మానించ బడింది. ఉగాది పండగ జయప్రదంగా జరిగింది.

## 'బాబూ' ప్రచురణలు

శ్రీ బాబూ కార్యాలయంవారు వేసిన పిల్లల కథలపుస్తకాలు మా కార్యాలయం చేరాయి. 'మాల వెంకన్న', 'గుర్రపుస్వారి', 'ధైర్యశాలి' — ఇటీవలనే ప్రచురించారు. ఒక్కొక్క పుస్తకం ఒక కథ. వెల రెండేసి అణాలు. కావలిస్తే "బాబు" ఆఫీసు, కాతిడ్రల్, మద్రాసు 6 అని రాయాలి.

## "బొమ్మరిల్లు"

ఇది కాకినాడ నుంచి కొత్తగా శ్రీ కె. రాజారావుగారిచే ప్రచురిత మగుచున్న పిల్లల (మాస) పత్రిక. ఇందులో రంగుల బొమ్మలు, కథలూ తమాషాలూ, వేస్తున్నారు. మొదటి సంచికలో "మా వింత అనుభవాలు" అని, "మా వూరి ముచ్చట్లు" అని కొత్త శీర్షికలుకూడా వున్నాయి. 58 పేజీల పుస్తకం వెల 5 అణాలు. సంవత్సరం చందా రూ 3-12-0 ఈ కొత్తయత్నానికి మా జేజేలు.



బాలానందం

ఏప్రిల్ 1950

**1-వ తేదీ శనివారం**

రారండోయ్, అక్కయ్య కబుర్లు మేక దొంగలు - నాటిక; పరీక్ష పాటలు; పొడుపుకథలు; చిట్టి పొట్టి పాటలు; చాలునింక.

**8-వ తేదీ శనివారం**

రారండోయ్; అక్కయ్య కబుర్లు. సవారి బోయీలు - నాటిక; జంతువుల కథలు; మీ పాటలూ ఆటీ; పాపాయి చదవాలి (Record); చాలునింక.

**15-వ తేదీ శనివారం**

రారండోయ్; అక్కయ్య కబుర్లు; గుడ్డివాళ్లు - ఏనుగ - నాటిక; చెమ్మ చెక్క - ఆట పాట; బుజబుజరేకులు (Record); చాలునింక.

**22-వ తేదీ శనివారం**


రారండోయ్; అక్కయ్య కబుర్లు; అన్నయ్యతో హాస్యాలు; నవ్వులపోటీ; నవ్వులపాట; చాలునింక.

**29-వ తేదీ శనివారం**

రారండోయ్; అక్కయ్య కబుర్లు; బంగారు బాతు - నాటిక; వెర్రి వెంకటాయి - కథ; సెలవుల్లో సరదాలు; చాలునింక.

## మాటలతో ఆటలు---నెం 6

బాలా! ఈదిగువ చదరంలోని అక్షరాలు నింపి, మాటలు పూర్తిచేసి ఉంచుకో! వచ్చే నెల 'బాల'లో సరియైన సమాధానం చూడు.



ఆధారాలు

**అడ్డము**

1. ఆంధ్రరాష్ట్రం ఇందులో ఉన్నా
3. పిల్లవాడు గాదు ;
6. పోకచెక్క
7. డాక్టరు ఇది పరీక్షచేస్తాడు (తలక్రిందు)
8. ఎటు తిరగేసినా సంతోషమే ;
9. అరణ్యము
12. ఈ నవమినాడు పండగ చేస్తారు
14. మరమేకు
15. చేతులు
16. గరిడీ.

**నిలువు**

1. కవిత్వము
2. కీళ్ళు వేస్తారు దీనితో
3. ధ్వని చేస్తాయి
4. యడమ కానిది
5. ఆ రోజున (తలక్రిందు)
10. నిర్మలము
11. నక్షత్రములు
12. వచ్చుట
13. యంత్రము
14. గాజుబుడ్డీ.

# మాటలతో ఆటలు - 5

(జవాబు)

అడ్డు: 1. ఉగాది; 3. పండుగ; 5. శరుడు; 6. పుత్రి; 8. వేము; 9. త్రిం-ఓం; 10. అంగ; 11. కల; 13. ఏతాము; 15. మువ్వురు; 16. నిరుడు.

నిలువు: 1. ఉడుపు; 2. దిశ; 3: పండు; 4. గల్లము; గడ్డము; 7. త్రిలింగ; 8. వేడుక; 10. అంగము; - అంశము; 12. లవుడు; 13. ఏరు; 14. ముని.

## నీ అదృష్టం ఫలితాలు

(జవాబు)

అ క - పరీక్ష ప్యాసు అవుతావు; అ గ - కొత్త బట్టలు చాలా కుట్టించుకుంటావు; అ చ - బంధువుల ఇళ్ళకు సెలవుల్లో వెళ్తావు; అ జ - బాగా మార్కులు వస్తాయి; ఆ క - మేష్టారు చేత చీవాట్లు తప్పించుకుంటావు; ఆ గ - విందులు, టీపార్టీలు మెండు; ఆ చ - సినిమాలు చాలా చూస్తావు; ఆ జ - దెబ్బలు తగులుతాయి జాగ్రత! ఇ క - తొందర పాటువలన నష్టం కలుగుతుంది; ఇ గ - ఆటల్లో దెబ్బ తగులుతుంది జాగ్రత; ఇ చ - స్నేహితులు నిన్ను ఏడిపిస్తారు; ఇ జ - నీకు గర్వంగా వుంది. కొంచెం తగ్గు; ఈ క - లెక్కలంటే భయపడకు; బాగా నేర్చుకో; ఈ గ - ఆరోగ్యం చూసుకో; ఈ చ - స్కూలుకి పోయే దారిలో ప్రమాదం జాగ్రత; ఈ జ - పుస్తకాలు "బట్టీ" పెట్టక తెలివిగా చదువు.

# పాయిగాని పాయి ఉత్తరం

(జవాబు)

పాపాయీ!

నువ్వు మీ నాన్నగారితో పికారుకు కారుమీద వెళ్ళావుకదూ? మీ నాన్నగారు నీకు కారప్పూస, పకోడి ఇచ్చారుకదూ? మీ ఇంటివాడు కకి వెన్నపూస కూడ కొన్నారుకదూ! పాపాలు కారుకు రూపాయి ఇచ్చారు కూడా!

నీతో మీ నాన్నగారు గుంతకల్లు, మండపాక, బొంబాయి, అమృతసరస్సు, భీమవరం గూర్చి చెప్పారుగా! ఆ తరువాత నువ్వు నీ స్నేహితులతో ఒప్పులకుప్ప, చెమ్మచెక్క, దాగుడుమూత, తుంముండ ఆటలు ఆడి ఇంటికివస్తూవుంటే, చీకట్లో ఒక గొల్లభామ మీద పడిందట! కీచుగాయి భయంకరమైన శబ్దం చేసిందట. ఆకాశం అంధకారంగా వుందట!

ఎలాగైతేనేం పొద్దున్నే లేచి, భాగాహారం, గుణకారం చేసి బడికి పోయావట. నిజమేనా?

ఇట్లు వెంకప్ప

## దాగుడు నదులు (జవాబు)

1. తుంగభద్ర; 2. సింధూ; 3. బ్రహ్మపుత్ర; 4. కృష్ణ; 5. కావేరి; 6. యమున; 7. గంగ; 8. పినాకిని; 9. సరస్వతి; 10. తపతి; 11. మహానది; 12. గోదావరి; 13. సరయు; 14. నర్మద.


Edited and Published by N.Raghava Rao & Printed by N.Kameswari at the "BALA PRESS", 170, Royapettah High Road, Madras-14

నవ్వుల పువ్వు



చి॥ వి. భగవతి (విజయనగరం)

మా తాతకంటే నేనే గొప్పకవినవుతా !



చి॥ "బలిజేపల్లి" గుడ్లా ప్రసాదరావు

లుబండి ఎక్కుతా దేశాలన్నీ తిరుగుతా !



కాటుక కన్ను



ఆంధ్ర, తమిళ, కర్ణాటక, నైజాము సంస్థానములలో దిగ్విజయముగ

నడచుచున్నది.



**6-వ**

ారము

ప్రతిభా వారి

# శ్రీ లక్ష్మమ్మ కథ...

ప్రొడ్యూసర్... డైరెక్టర్... జి. బలరామయ్య

ంజలీదేవి ; నాగేశ్వరరావు ; శివరావు ; జి. వరలక్ష్మి ; సూర్యప్రభ ;